THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెలరు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

J20614

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త,
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెలరు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No M, 1118 సంపుటం 38. సంచిక 215 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 8-11-1951 వెల 1 అణా, హోల్ 0-1-2.

ఫిబ్రవరి 11 లోగా ఈ రాష్ట్రంనుంచి ప్రజాప్రతినిధుల సభకు ఎన్నిక పూర్తికావాలి

రష్యాతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోడానికి ఈజిప్టు ప్రయత్నం

కమ్యూనిస్టుచైనా సభ్యత్వంపై సమితిలో కైరో అనుకూల వైఖరి

మాస్కోకు ప్రత్యేకదూత ప్రయాణంపై ఈజిప్టు పత్రికల వ్యాఖ్యలు

కైరో, నవంబరు 6: "సోవియెట్ ప్రభుత్వంతో అత్యంత ప్రధానమైన రహస్య రాయబారాలు జరిపే నిమిత్తం ఒక ప్రముఖ ఈజిప్షియన్ నాయకుడు మాస్కోకు బయలుదేరి"నట్లు ఇక్కడి దినపత్రిక "అల్ నిడం" ఈరోజున ప్రకటించింది.

"అల్ నిడా" పత్రిక ఇంకా ఇలా వ్రాసింది: "ఈ ప్రముఖవ్యక్తి సోవియెట్ ప్రభుత్వ విదేశాంగశాఖ ఉన్నతాధికారులతో సంభాషణలు జరుపుతారు. ఆ సంభాషణల ఫలితంగా ఈ ఉభయదేశాల మధ్య ఉన్న సంబంధాలలో అత్యంత ప్రధానమైన మార్పులు రావచ్చునని తెలుస్తున్నది.

"మాస్కోలోని ఈజిప్షియన్ రాయబార కార్యాలయంనుండి ప్రభుత్వానికి ఇప్పుడే ఒక నివేదిక చేరినది. దానిలో ఈజిప్టు ప్రజలందరికి మహా ఆనందం చేకూర్చగలిగిన ప్రధాన నిర్ణయాలు ఉన్నవి." ఈజిప్టు, తదితర ముఖ్య ప్రాచ్యరాజ్యాలు "కమ్యూనిస్టు దేశాలు" కాలేవని ఈజిప్షియన్ నాయకులు ఇంతవల పెబుతూ ఉన్నప్పటికి ఈ పత్రిక ప్రకటనకు, ఇతర ఈజిప్షియన్

2-వ పేజీ చూడుడు

మధ్యప్రాచ్య రక్షణ ప్రతిపాదనలు

ఈజిప్టు నిరాకరణపై సిరియాప్రధాని విమర్శ

మాస్కో, నవంబరు 6: ఇతర అరబ్ రాజ్యాలతో సంప్రదించకుండా ఈజిప్టు మధ్యప్రాచ్య రక్షణకు పశ్చిమదేశాలు చేసిన ప్రతిపాదనలు నిరాకరించినదని సిరియా ప్రధాని హసన్ హకీమ్ ఈరోజున విమర్శించారు. అదు, పేగు ప్రధానిక మన్నురించి, ఈజిప్టు ఇతర అరబ్ రాజ్యాలతో సంప్రదించి ఉండవలసినదని కూడా ఆయనఅన్నారు.

"సిరియా ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను శ్రద్ధతో పరిశీలిస్తున్నది. అరబ్ రాజ్యాల విదేశాంగ మంత్రులు పారిస్‌లో జరిపే సంప్రతింపుల ఫలితానికి కూడా ప్రభుత్వం నిరీక్షిస్తున్న" దని హసన్ హకీమ్ ప్రకటించారు.

సోవియట్ ఆక్షేపణపట్ల అంకారా వైఖరి

లండన్, నవంబర్ 6: అట్లాంటిక్ ఒప్పందంలో టర్కీ చేరినందుకు ఆక్షేపణ తెలుపుతు రష్యాపంపిన సందేశం రష్యాస్య ప్రయోజనాలకు ఉపయోగపడేది కాని, అంతకుమించి ఇతర ప్రాధాన్యతలేదని అంకారా రేడియో చేసిన ఉద్ఘాటించింది.

అట్లాంటిక్ ఒప్పందపు అంకురార్పణ, జరిగినప్పటి నుంచి, స్వతంత్ర జర్మన్ సైన్యస్థాపన, బ్రిటన్‌లో అమెరికన్ వైమానిక స్థావరాల ఏర్పాటు, ఒప్పందంలో నార్వేచేరిక మొదలయిన అంశాలకు రష్యా ఆక్షేపణ తెలుపుతునే ఉన్నది. వాటిని పశ్చిమరాజ్యాలు నిరాకరించినవి.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవి

న్యాయమూర్తి శ్రీ పతంజలి శాస్త్రి నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 7: సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ పతంజలి శాస్త్రి ఈరోజున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియుక్తులైనారు.

ఈ సందర్భంలో భారత ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాలశాఖ ఇలా ప్రకటించినది.—

"శ్రీ హరిలాల్ జె. కనియా మృతి చెందిన కారణంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిలో ఖాళీ ఏర్పడినది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ పతంజలి శాస్త్రిగారిని ఇండియా అన్యక్షుడు నవంబరు 7 నుండి తిరిగి ఉత్తర్వులు జారీఅయ్యే పర్యంతం ఆ ఖాళీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు."

జనతా ఎక్స్‌ప్రెస్‌కు అదనపు పెట్టెలు

మదరాసు, నవంబరు 7: శనివారం నాడు మదరాసునుండి కలకత్తా వెళ్ళే జనతా ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా రెండు పెట్టెలు ఒక్లేక్ వాక్‌ను తగిలిస్తారు ఈ పెట్టెలను బెజవాడలో విడదీసి బెజవాడనుండి రాత్రి 11-30 కి వెళ్ళే బెజవాడ-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్‌కు తగిలిస్తారు. ఈ రైలు సోమవారం సాయంత్రం 6-45 కి ఢిల్లీ చేరుతుంది ఈ సర్వీసు వారానికి ఒక సారి వుంటుంది.

సుప్రీంకోర్టుప్రధానన్యాయమూర్తి హరిలాల్ కనియా మరణం

న్యూఢిల్లీ, నవంబరు 8: సుప్రీంకోర్టు ప్రథమ ప్రధాన న్యాయమూర్తి సర్ హరిలాల్ కనియా నేటి రాత్రి 9-20 కు హృదయదలనం అగిపోవడంవల్ల మరణించారు.

కొంతకాలంగా సర్ కనియా రక్తపు పోటువల్ల బాధపడుతూ వున్నారు. శాలుగురోజుల క్రిందట వారికి కొంచెం గుండె చేసింది. పదవిలో నిర్విరామంగా పని చేస్తునే వున్నారు. గతరాత్రి ప్రొద్దు పోయిందాకా పని చేస్తుండిరి. గుండె నొప్పి రాగా ప్రాణవాయువునుఇచ్చారు. స్వస్థత పొందుతున్నట్లే కనిపించింది. కాని కొంతి సేపైన తరువాతి ఆయన స్థితి విషమించింది. రాత్రి 9 20 కు మరణించారు.

అత్యంత ప్రతిభావంతుడగు న్యాయవాది, న్యాయమూర్తి అయిన సర్ కనియా 1890 సం॥ లో జన్మించారు. బొంబాయి హైకోర్టులో 18 సంవత్సరములు ప్రాక్టిస్ చేసి కీర్తి ప్రతిష్టలు సంపాదించారు. తరువాతి బొంబాయి హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. కొంతకాలం ప్రధాన న్యాయమూర్తిగా గూడా వున్నారు. అనంతరము ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి అయినారు. ఫెడరల్ కోర్టును సుప్రీమ్ కోర్టుగా మార్చిన తరువాతి దాని ప్రథమ న్యాయమూర్తిగా వున్నారు. కనియాగారి మరణవార్త వినగానే అధ్యక్షుని కార్యదర్శి, ప్రభుత్వ కార్యదర్శులు, అటార్నీ జనరలు, సాలిసిటర్ జనరలు వారి ఇంటికి వచ్చి తుదిదర్శనం చేసికొని వెళ్లారు. కేసులను విచారించే తేదీల విషయమై గత సాయంత్రంకూడా సర్ కనియా

2-వ పేజీచూడుడు

రష్యా-పర్షియా సరిహద్దు నిర్ణయ ఒప్పందంపై సంతకాలు

టెహరాన్, నవంబర్ 6: పర్షియా, సోవియట్ యూనియన్‌ల మధ్య సరిహద్దుల విషయమై ఉన్న వివాదాలను పరిష్కరించుకుంటూ ఉభయ దేశాలూ చేసుకున్న ఒప్పందంమీద నేడు సంతకాలు జరిగినవి.

పర్షియా విదేశాంగ కార్యాలయము సోవియెట్ రాయబారి కార్యాలయమూ ఈ ఒప్పందాన్ని పరస్పరగుర్తుకున్నారు. ఉత్తర పర్షియాలోని ఆస్తారానగరంలో ఒడంబడికపై సంతకాలు జరిగినవి

గతరాత్రి పర్షియన్ పత్రికలు ఈ విషయమై ప్రస్తావిస్తూ, వివాదాంశాలు పన్నెండింటిలో మూడింటి మీద సమాధానం కుదిరినట్లు వ్రాసినవి.

ఈవేళ 8 కేల మంది పర్షియన్ ప్రజలు-ఇంగులో బురఖాలు ధరించిన స్త్రీలు కూడా ఉన్నారు.-టెహరాన్ నగర మధ్యభాగంలో ఉన్న ఫాజియా చౌకులో పర్షియా ప్రభుత్వ విధానాన్ని పరిస్కరిస్తూ, బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్య వాదాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు జరిపారు. కమ్యూనిస్టు (టూడే) అభిమానులు ఇదేవల జరిగిన పశ్చిమ రాజ్య ప్రతికూల ప్రదర్శనలకు జవాబుగా, సామ్రాజ్యవాద ప్రతిఘటనలో తాము కమ్యూనిస్టులకు తీసిపోమని రూపించే నిమిత్తం 'మార్టిరీస్ ఇస్లాం'

(2-వ పేజీ చూడుడు)

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఆదేశం

పార్లమెంట్‌కూ, అసెంబ్లీకీ ఒకేసారి ఎన్నికలు: రేపే ఇతర వివరాల ప్రకటన

ఢిల్లీ, నవంబరు 7: ప్రజాప్రతినిధులసభకు 1952సం॥ ఫిబ్రవరి 11 తేదీకిపూర్వము మద్రాసు రాష్ట్రములోని ఆయా నియోజకవర్గములనుండి ప్రతినిధులను ఎన్నుకోవలసి యున్నదని మద్రాసు రాష్ట్ర నియోజకవర్గములను హెచ్చరిస్తూ భారతిప్రభుత్వాధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాదు నేడొక తాఖీదును జారీచేసారు.

ఇండియా పార్లమెంటుకు అవగా ప్రజా ప్రతినిధుల సభకు మద్రాసు రాష్ట్రమునుండి 75 మంది సభ్యులు ఎన్నుకోవలసి యున్నది.

ఇందులో 12 సభ్యత్వి స్థానములు షెడ్యూల్డు తెగలవారికి, ఒక సభ్యత్వస్థానము షెడ్యూల్డు జాతుల వారికి ప్రత్యేకింప బడినవి. పైజెప్పిన 75 మంది సభ్యులును మద్రాసు రాష్ట్రంలోని 62 పార్లమెంటరీ నియోజక వర్గములనుండి ఎన్నుకోబడ వలసియున్నారు. ఇందులో 49 నియోజక వర్గములనుండి నియోజక వర్గానికొక సభ్యుడుచొప్పున ఎన్నుకోబడ వలెను.

13 నియోజక వర్గములు మాత్రము ఇద్దరేసి సభ్యులను ఎన్నుకోవాలి.

ఈ పార్లమెంటరీ ఎన్నికలకు అభ్యర్థులుగా ఉండదలచిన వారి దరఖాస్తులను దాఖలు చేయవలసిన తేదీ ఆ దరఖాస్తులను పరిశీలించే తేదీ, దరఖాస్తులను ఉపసంహరించుకొనుటకు వీలైన కట్టకడపటి తేదీ శుక్రవారంనాడు కేంద్రప్రభుత్వము ప్రకటింప గలదు.

మద్రాసు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలన్నూ యీ పార్లమెంటు సభ్యుల ఎన్నికలనువికాలమందే జరుగగలవు.

మద్రాసు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల విషయమై మద్రాసు గవర్నరు యిటువంటి తాఖీదునే ఒకటి ప్రకటింప గలరు.

మద్రాసు రాష్ట్ర అసెంబ్లీకి మొత్తం 375 మంది సభ్యులను ఎన్నుకోవాలి. ఇందులో 26 స్థానములు షెడ్యూల్డు తెగలువారికి 4స్థానములు షెడ్యూల్డు జాతులకు ప్రత్యేకింప బడినవి-పైజెప్పిన మొత్తము సభ్యులు 308 నియోజక వర్గముల నుండి ఎన్నుకోవాలి. అందులో 243 నియోజక వర్గాలనుంచి ఒక్కొక్క సభ్యుడు చొప్పున ఎన్నుకోవాలి. 16 నియోజక వర్గాల నుండి యిద్దరేసి చొ॥ ఎన్నుకోబడ వలెను.

కాంగ్రెస్ నుండి శ్రీ కాళేశ్వర్రావు రాజీనామా

ఆంధ్ర ఫ్రంటు అనే ప్రత్యేక పార్టీ స్థాపన

విజయవాడ, నవంబరు 7: మదరాసు శాసనసభలో "ఆంధ్రాఫ్రంట్" అనే పేరుతో ఒక కొత్త రాజకీయ పక్షాన్ని స్థాపించుటకున్నూ, రానున్న ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సమస్యపై పోటీ చేయాలనీ నిశ్చయించబడిందని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడు ఇక్కడ విల్లడించారు.

శ్రీ కాళేశ్వరరావుగారు శాసనసభ్యత్వమునకు, ఆంధ్ర ప్రదేశ కాంగ్రెస్, అ. భా. కాంగ్రెసు సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చి ఆంధ్రాఫ్రంట్ తరపున శాసనసభకు విజయవాడ నియోజకవర్గంనుండి పోటీచేయుటకుకూడా నిశ్చయించినట్లు తెలియజేశారు.

(స్వ. వి.)

శ్రీ కళావెంకట్రావుగారు

మదరాసు, నవంబరు 7: ఆరోగ్య మంత్రి శ్రీ కళా వెంకట్రావు గారు ఇవ్వాళ మధ్యాహ్నం చిత్తూరుజిల్లా నుండి మదరాసు వచ్చారు.

నగరంలో వర్షం

మదరాసు, నవంబరు 7: మదరాసు నగరంలో రెండు మూడు రోజుల నుండి ముసురుపట్టి కొద్దిగా వర్షిస్తోంది. మేఘాలు యింకా దట్టముగా లేవు. నిన్న ప్రొద్దున కొన్ని స్థలాల్లో తుంపరలు కురిసి తరువాతి మధ్యాహ్నానికి ఎండ కాచింది. నిన్న ఉదయం నుండి యీవాళ ఉదు 8-30 గంటలవరకు 24 గంటల్లో 8 సెంట్ల వాన పడింది. ఈ రోజు ఉదయం 8-30 నుండి మధ్యాహ్నం 1-45 వరకు 99 సెంట్లు వాన కురిసింది. యీ వానలు యీశాన్య వర్షవాయువుకు అంకురార్పణమా అనే సంగతియింకా సందేహంగా నున్నది. అక్టోబరు మాసంలో సామాన్యంగా కురువలసిన 12 అంగుళాలకు 3 అంగుళాల వాన మాత్రమే పడింది. ఈశాన్య వర్షవాయువు యింకా సరిగా ప్రబలలేదని వాతావరణ శాస్త్రజ్ఞులు అభిప్రాయమైయున్నట్లు తెలుస్తోంది.

ఆయుధాల కంట్రోలుకు అగ్రరాజ్యత్రయ పథకం

సమితి కార్యదర్శికి నివేదన

పారిస్, నవంబరు 6: అమెరికా ఫ్రాన్సు, బ్రిటన్లు అస్త్ర సన్యాసానికి అనువైన పథకం ఒకటి తయారు చేశాయనీ ఆపథకాన్ని అవి ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వీలీకి అందజేసి జనరల్ అసెంబ్లీ సమావేశంలో చర్చకు పెట్టవలసిందిగా కోరగలవనీ తెలుస్తున్నది.

ఆ పథకంలోని ముఖ్యాంశాలు ఇవి: ప్రతిదేశమూ తన దగ్గర ఎంతసైన్యం వున్నదీ, అణ్వస్త్రాలతోపాటు ఏయే ఇతరరకాల ఆయుధాలు ఎన్నెన్ని నిలవవున్నదీ లెక్క చెప్పాలి ముందు ప్రపంచంలోని అగ్రరాజ్యాలు ఈవివరాలను పైటపెట్టాలి.

ప్రతిదేశానికి ఒక అంతర్జాతీయ సంఘాన్ని తనిఖీకిపింపి, ఈ లెక్కల నిజానిజాలు తేల్చాలి; అంతేగాక ముమ్మందు రహస్యంగా ఆయుధోత్పత్తి జరగకుండా చూడడానికి ప్రతిదేశంలోనూ గట్టి నిఘా ఏర్పాటు చేయాలి. ఈ పర్యవేక్షణ ఎప్పుడో ఆదేశాలఇచ్చినప్పుడు కాకుండా ఎప్పటికప్పుడు జరుగుతూ వుండాలి.

ఫూమన్ - విషిన్‌స్కీ సమావేశం

పారిస్, నవంబరు 6: రష్యా విదేశాంగమంత్రి విషిన్‌స్కీ ఈవేళ ప్రొద్దున ఫ్రెంచి విదేశాంగమంత్రి ఫూమన్‌తో 15 నిమిషాలు ఇష్టాగోష్ఠిగా సంభాషించారు.

అంతర్జాతీయ విభేదాల పరిష్కారానికి అగ్రరాజ్య సమావేశం జరగాలి

సమితి అరవసమావేశ ప్రతినిధులకు స్వాగతంచెప్తూ ఫ్రెంచి అధ్యక్షుని సూచన

పారిస్, నవంబరు 6. అంతర్జాతీయ విభేదాలను పర్దుబాటు చేయడానికి అగ్రరాజ్య చతుష్టయ ప్రధానులు సమావేశం కావాలని ఫ్రెంచి అధ్యక్షుడు విన్సెంట్ ఆరియోల్ ఈవేళ యిక్కడ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అరవ సమావేశంలో సూచించాడు.

ఈ జనరల్ అసెంబ్లీ అరవ సమావేశానికి మెక్సికో ప్రతినిధి జార్జిటు పాడిల్లా నెర్వో, అధ్యక్షుడుగా ఎన్నిక అయినాడు. మొట్టమొదట పాత అధ్యక్షుడు ఎంతెజాం సమావేశం ప్రారంభమైనట్లుగా ప్రకటించాడు. వెంటనే ప్రతినిధులు ఆచారానుసారం తమతమ స్థానాలలో లేచినుంచొని ఒక నిమేషం కౌలం మౌనముద్రవహించారు. అంతట ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడువిన్సెంట్ ఆరియోల్ సభ్యులకు స్వాగతం చెబుతూ, అంతర్జాతీయ శాంతిసంరక్షణకు యింకా కట్టుదిట్టమైన కొత్త మార్గాలు పటుతరమైన సూతనపద్ధతులు ఎవరైనా సూచించ గల్గినట్లయితే, ఫ్రాన్సు అట్టి సమస్తిరక్షణ ఏర్పాట్లలో తప్పక సహకరించగలదనీ, ప్రస్తుత జనరల్ అసెంబ్లీ సమావేశం జరుగుతూ వుండగానే పారిస్‌లో అగ్రరాజ్య చతుష్టయ ప్రధానులు కూడా సమావేశమై సంప్రతింపులు జరపటం వాంఛనీయమనీ అన్నాడు.

"ఫ్రాన్సుయొక్క పూర్వ చరిత్రను గమనించినా, ఫ్రెంచి ప్రజల ఆచార సంప్రదాయాలను పరిశీలించినా, ఫ్రెంచి జాతి శాంతికాముకమైన జాతి అని స్పష్టం అవుతుంది. అనాదినుంచీ కూడా సమష్టి రక్షణ ఏర్పాట్లకు ఫ్రాన్సు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నది. యూరప్‌ను అంతర్జాతీయ శాంతిసంరక్షణకు ఒక సంయుక్త ఫెడరేషన్‌గా నిర్మించడానికి ఫ్రాన్సు కృషి చేస్తున్నది.

తృతీయప్రపంచసంగ్రామాన్ని నివారించాలంటే, ప్రస్తుతం ప్రపంచాన్ని కలచివేస్తున్న సమస్యలను తొలగించాలంటే, మన అందరిలోను కృతనిశ్చయబుద్ధి, పరస్పర సహకారం అవశ్యకం. బహిః పరిస్థితులకు వశలమై పోకుండా వాటిని వశపరుచుకోవడానికి ప్రయత్నించాలి. అంతర్జాతీయ శాంతి సంరక్షణకోసంసమిష్టిశ్రేయస్సుకోసం ప్రతి దేశమూకూడా తన వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛనూ హద్దులో వుంచుకోవాలి." అని ఆరియల్ ఉద్బోధించాడు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఎంతెజాం, భవిష్యత్తును గురించి అంతనిస్పృహ చెందవలసిన అవసరం లేదనీ, పరిస్థితులు కొంత ఆశావహంగానే వున్నాయనీ అన్నారు. కొరియాలో జరుగుతున్న యుద్ధవిరమణ సంప్రతింపులు సఫలమైనట్లయితే, అంతర్జాతీయ పరిస్థితి యిప్పటికన్నా ఎన్నో రెట్లు ఆశావహంగా వుండేదని ఆయన అన్నాడు. జనరల్ అసెంబ్లీ అధ్యక్షుపదవికి డా॥ పాడిల్లా నెర్వో (మెక్సికో,) విక్టర్ బెల్లాండ్ (పెరుచి,) ఒడాల్బో కోస్టా (బొలీవియా) పోటీ చేశారు. వీరిలో నెర్వోకు 44 వోట్లు, పెరూ ప్రతినిధికి 9 వోట్లు, బొలీవియా ప్రతినిధికి 6 వోట్లు వచ్చాయి అధ్యక్షుణ్ణి ఎన్నుకోడానికి ముందు క్రెడెన్షల్స్ కమిటీ ఎన్నిక జరిగింది. బొలీవియా, చైనా, రష్యా, ఎథియోపియా, ఫ్రాన్సు, హాయిటీ, ఇండోనీషియా, ఇరాక్, న్యూజీలాండ్, ప్రతినిధులు ఈకమిటీలో సభ్యులుగా ఎన్నిక అయినారు.

తమను అధ్యక్షుడుగా ఎన్నుకొన్నందుకు సభికులకు కృతజ్ఞత తెలుపుతూ మెక్సికో ప్రతినిధి డా॥ నెర్వో 'శాంతి సంరక్షణే ఈ జనరల్ అసెంబ్లీ సమావేశానికి ముఖ్యకర్తవ్యం అని, ప్రస్తుతపోకడలను ఒక్కటిగా చేస్తే ప్రపంచ సంగ్రామం నివార్యమవుతుందేమో అనిపిస్తుందేమో' అన్నాడు.

ఇండియాలో నూనె పరిశుద్ధి కేంద్రాల స్థాపన ప్రయత్నాలు

అమెరికన్ నిపుణులచే బొంబాయిలో స్థల పరిశీలన: మద్రాసు, కలకత్తాలలోకూడా పరిశీలన

బొంబాయి, నవంబర్ 6. దేశానికి కావలసిన పెట్రోలు మొదలైనవి నిరాఘాటంగా సమకూరేటట్లు చేసే నిమిత్తం భారతప్రభుత్వం దేశంలో మూడు పరిశుద్ధి కేంద్రాలను స్థాపించ నిశ్చయించుకున్నది.

ఇందులో మొదటిదయిన బొంబాయి కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి వీలయిన స్థలంకోసం ముగ్గురు అమెరికన్ నిపుణులు, నలుగురు ఉన్నత భారత ప్రభుత్వోద్యోగులూ బొంబాయి రేవు వెంబడి 7 మైళ్ల ప్రదేశాన్ని పరిశీలించారు. రేవునుంచి నగరంలోని ప్రధాన నూనె సప్లయి కేంద్రాలకు వెళ్లే నూనెగొట్టాలను కూడా వారు పరిశీలించి, వాటి సమీపంలో అనుకూలప్రాంతం కనిపిస్తుందేమోనని చూశారు.

వీరు బుధవారంకూడా ఈ పరిశీలన సాగిస్తారు.

భారత ప్రభుత్వ శాస్త్రపరిశోధన-ప్రకృతి సంపదలశాఖ కార్యదర్శి డా॥ భట్నాగర్ ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకుని, అమెరికాలో శ్టాండర్డ్ వాక్యూం ఆయిల్ కంపెనీ, కాలెక్స్ కంపెనీ, బర్మా షెల్ కంపెనీలతో సంప్రదింపులు జరిపారు. ఆ కంపెనీల నిపుణులు ఇప్పుడు ఈ పరిశీలనలను జరుపుతున్నారు. ఈ నిపుణులు డిసెంబర్‌లో మద్రాసు, కలకత్తాలకు కూడా వచ్చి, అక్కడ కూడా ఈ కేంద్రాలను నెలకొల్పే విషయమై పరిశీలిస్తారు.

అయితే ఈ కేంద్రాల స్థాపనలో ఉన్న చిక్కులు ఇవి:-(1) యంత్రపరికరాలను కొనటానికి విదేశీద్రవ్యం కావాలి. (2) పని సాగటానికి నిత్యం నుడిమినూనె సప్లయికావాలి. (3) పిడ్డి చేయబడ్డనూనె రవాణాకు టాంకర్లు కావాలి.

అయితే భారత ప్రభుత్వం సాగించిన సంప్రదింపులవల్ల పైచెప్పిన మూడు నూనెకంపెనీలు బొంబాయి, కలకత్తా, మద్రాసుల్లో ఒక్కొక్కరు ఒక్కొక్కచోట కేంద్రాలను నెలకొల్పటానికి అంగీకరించారు. వాటిల్లో రెండు డాలర్ ప్రాంతి కంపెనీల వల్లనూ, ఒకటి రూపాయిల ప్రాంతి కంపెనీలవల్లనూ నెలకొల్ప బడుతుంది ఈ సంప్రదింపుల్లో ప్రస్తావించబడ్డ ప్రధానాంశం విదేశీయ పెట్టుబడులకు ఇచ్చే హామీలకూ పదుపాయాలకూ సంబంధించినవి. అయితే ఈ విషయంలోకూడా భారత ప్రభుత్వానికీ నూనె కంపెనీలకూ తృప్తికరమయిన సమాధానం కుదిరినట్లు తెలుస్తున్నది. బొంబాయి పరిశుద్ధకేంద్రం రెండు మూడు సం॥ లలో పూర్తికాగలదని తెలుస్తున్నది.

అయిదో ఆటంబాంబు ప్రయోగ పరీక్ష

వేగాస్, నవంబరు 6. అమెరికాలో అయిదో ఆటంబాంబు ప్రయోగపరీక్ష జరిగింది. బాల్లెస్టను పర్వతము మీదనుంచి యీ ప్రయోగమును చూచినవారు యిలా చెప్పారు. ఈ పర్వతము యీకాకైదానములకు 45 మైళ్ల దూరంలో ఉంది. బాంబుకేలిన 5 నిమిషములతర్వాతి పర్వతంఅంతా రెండుమార్లు గజగజలాడింది. ఆ పేలుడు శబ్దం అరనిమిషంసేపు ఉంది ఇది ప్రతిధ్వనితోకూడిన మారు మోత. ఆటంబాంబు విమానంమీదనుండి క్రిందకు పడవేసినమ్మట అది పేలింది. 10 వేల గజాలఎత్తున రెండు బి. 29 విమానాలు ప్రయోగానికి ముందుగా ఆ ప్రదేశం మీద ఎగిరెను. పరీక్షాప్రదేశం యీకాకైదానమై యుండెను. ఈ ప్రయోగం సేలఅదుసున జరుగునని గతవారం ప్రచురులుండెను. బాంబు ప్రేలినమ్మట పెద్ద జ్వాలాస్తంభము సేగ వేల గజాల ఎత్తుకు పైకిలేచింది. బాంబువేసిన 4 నిమిషాల అనంతరం యీ జ్వాల పైకి లేచింది పర్వతము గజగజ లాడుటకు 1 నిమిషము ముందుగా యీ జ్వాల పైకి లేచింది, అటుపిమ్మట ఆ జ్వాల పోయి పొగమేఘం ఆకాశాన్ని ఆవరించింది

కౌలాలంపూరు, నవంబరు 7: కౌలాలుంపూరుగా మారటానికి సిద్ధంగాఉన్నట్టు కాశ్మీరు రీజంటు యువరాజా కరణ్ సింగ్ యు. పి. ఐ. వారితో చెప్పారు.

కాశ్మీర్ యువరాజు నిర్ణయం

శ్రీనగర్ నవంబరు 6: కౌలాలుంపూరుగా మారటానికి సిద్ధంగాఉన్నట్టు కాశ్మీరు రీజంటు యువరాజా కరణ్ సింగ్ యు. పి. ఐ. వారితో చెప్పారు.

స్యాడాస్

రేడియం డయల్ .... రు 20
సాదా .... రు 18/8
ఇంగ్లండులో స్మిత్ కంపెనీవారిచే దృఢముగా నిర్మింపబడిన అలారం టైమ్‌పీసు. నలుపులోను, క్రోంలోను అందమైన కేసులో అమర్చబడినది. ప్రకాశవంతమైన 4" డియల్.
పోస్టు ద్వారా ఆర్డరు పంపేటప్పుడు రు. 8/-లు అడ్వాన్సు పంపవలెను.
చిల్లర అమ్మకము మాత్రమే.
వీ. ఆర్ అండ్ సన్సు, లిమిటెడ్,
మద్రాసు, ఉదకమండలం.

త్వరలో విడుదల
మోహన్ వారి
సర్కస్
—:కారణం:—
వీణ * అజిత్ * శశికళ * ఉల్లాస్ * ఉషాకిరణ్ * కుక్కూ.
—: కేంద్రములు :—
విజయవాడ — మారుతి * గుంటూరు — సరస్వతి * విశాఖపట్టణం — పూర్ణా
నెల్లూరు — వినాయక * అనంతపురం — రామకృష్ణా



MATA. పూర్ణా రిలీజ్.

గంటల పంచాంగం

ఖర సం॥ కార్తిక శు॥ దశమి

1951 సం॥ నవంబరు 8 గురువారం

శు॥ దశమి రా 9-9 వి సా 5-9 వర్జ్యం రా 11-31 ల 1-7 కు.

శు॥ ఏకాదశి నవంబరు 9 శుక్రవారం

శు॥ ఏకాదశి రా 8-30 పూర్వా సా 5-4 వర్జ్యం రా 2-46 ల 4-28 కు.

ఆంధ్రపత్రిక

ఒడలెరుగని యెరింపిని సరిపని, యప్రియము తన మదుటంబున కగు దా వారులకు నవిసేయకునికి పరాయణము పరమధర్మపథముం జెల్పన్ (మహాభారతము)

ఖర సం॥ కార్తిక శు॥ దశమి

గురువారం

ఎగుమతి దిగుమతి విధానం

ఎగుమతి, దిగుమతి విధానాలను మార్చవలసిన అవసరం ఏమీ కన్పించడం లేదని కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పారిశ్రామిక శాఖామంత్రి హరే కృష్ణ మెహతాబ్‌గారు ప్రకటించారు. నగరంలో జరిగిన ఎగుమతి, దిగుమతి నోటిఫికేషన సంఘాల సమావేశంలో మాట్లాడుతూ మన ఎగుమతి వ్యాపారం చాలా తృప్తికరంగా ఉందన్నారు. 1950-51 మొదటిఅర్ధ సంవత్సరంలో కంటె 1951-52 అర్ధ సంవత్సరంలో దేశం ఎగుమతి చేసిన వస్తువుల విలువ దాదాపు నూటయాభై కోట్లు ఎక్కువగా ఉన్నట్లు వీరు ప్రకటించారు. ఆనిధమైన లెఖ్ఖలు దిగుమతుల విషయంలో వెల్లడించక పోయినా ఎగుమతులు అధికం కావడంవల్ల వచ్చిన ప్రయోజనాలు దిగుమతులు అధికంకావడంతో రద్దయిపోవని, పోలేదని మెహతాబ్‌గారి ప్రసంగమునుబట్టి గ్రహింపవచ్చును.

ఎగుమతి, దిగుమతి విధానంలో మార్పేమీ ఉండదుగనుక వాడుక వస్తువుల ధరలలోగానీ, అవిలభించే పరిస్థితులలో గానీ మార్పేమీ ఉండదని చెప్పవచ్చును. దక్షిణ భారతవాణిజ్య మండలి విజ్ఞప్తికు సమాధానమిస్తూ ముందు దేశావసరములు తీరిన తరువాతి, మిగులు ఉన్న సరుకునే ఇతర దేశాలకు ఎగుమతి చేయవలసి వుంటుందని చెప్పారు. క్రిందటి సంవత్సరం వస్త్రము విషయంలో ప్రభుత్వ విధానం ఇందుకు పూర్తిగా భిన్నంగా వుంది. దేశావసరములను పాటించకుండా బట్టను ఎగుమతి చేయడం జరిగింది. అందువల్ల ధరలు పెరిగి పోవడము, బట్ట దుర్లభం కావడం జరిగింది. అలాంటి దుస్థితితిరిగి ఏర్పడదని వస్త్ర ఎగుమతి దారులుగానీ, పరిశ్రమల మంత్రిగాని హామీ ఇవ్వలేదు.

కాని రాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకారసంఘముల వారి విజ్ఞప్తికు మెహతాబ్‌గారిచ్చిన సమాధానాన్ని బట్టి వచ్చే సంవత్సరం దూది ఎక్కువగా దిగుమతి కాగలదనీ అందువల్ల చేనేతవారికి నూలు విరివిగా లభ్యమవటమే గాక దేశంలోనిల్లుబట్టఉత్పత్తికూడా అధికంకాగలదనీ అనుకోవచ్చు అయినా దేశానికి అత్యవసరమైన విదేశద్రవ్యాన్ని సంపాదించగల సరుకును ఎక్కువగా ఎగుమతిచేయకతప్పదు. మధ్య, దూరప్రాచ్య దేశాల్లో భారత దేశ వస్త్రాలకు ఎక్కువ గిరాకి వుంది. జపాన్‌లో తిరిగి వస్త్ర పరిశ్రమను పూర్వంలాగా వర్ధిల్లడంవల్ల ఇకముందు భారతవస్త్ర పారిశ్రామికులు తీవ్ర మైన పోటీని ఎదుర్కొనవలసి వుంటుంది.

ఈ పరిస్థితులలో భారత ప్రభుత్వం అనుసరించదగిన విధానం ఒక్కటే-ఇటు ఎగుమతులను వృద్ధిచేస్తూ, అటు దిగుమతులనుకూడా ఎక్కువచేసి వాడుకి వస్తువులధరలను తగ్గించడానికి తీవ్ర ప్రయత్నం చేయవలసివుంటుంది.

ఈ సందర్భంలో ఎగుమతి సలహాసంఘ సభ్యులు కొందరు సూచించినట్లు ప్రభుత్వం ఎగుమతి సుంకముల ప్రమాణమును తగ్గించు విషయమై ప్రభుత్వం శీఘ్రంగా ఒక నిర్ణయానికి రావలసివుంటుంది. ఇప్పటికి వరకు మొత్తమును ప్రమాణంగా తీసుకుంటే యుద్ధానికి పూర్వము ఉండిన ఎగుమతి ప్రమాణాన్ని ఇప్పటికీ పొందలేదనే చెప్పవలసి వుంటుంది. 1939 కి పూర్వము యూరప్ దేశాలకు ముఖ్యంగా పశ్చిమదేశాలకు భారత దేశమూనె గింజల ఎగుమతి చాలా ఎక్కువగా వుంటూ వుండేది. 1939 యుద్ధంతో ఆ వ్యాపారం అంతా పూర్తిగా దెబ్బతిని పోయింది. ఆవ్యాపారమునుపునరుద్ధరించడానికి భారత ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేయాలి. వేరుసెనగపై ఇటీవల విధించిన విపరీతి ఎగుమతి సుంకము ఇట్టి వ్యాపారాభి వృద్ధికి కొంత అంతరాయము కాకతప్పదు.

ఈ ఎగుమతి సుంకముల వ్యవహారం అంతా కేంద్ర ప్రభుత్వం సమష్టిగా నిర్ణయించవలసిన విషయం అనీ, ఎగుమతి దారులు ఏవైనా సూచనలను గానీ, ఆక్షేపణలను గానీ, సవివరంగా తెలిపితే వాటిపై అవసరమైన దర్యాప్తు తీసుకోగలమనీ మెహతాబ్‌గారు వాగ్దానం చేశారు. ఏమైనా వెనుకటికంటే ఇప్పుడు ఎగుమతి దిగుమతి విధానాల సమన్వయానికికొంత ప్రయత్నం జరుగుతున్నది. అదే ఒక శుభ సూచన.

స్టాలినుకు నెహ్రూ అభినందనములు

ఢిల్లీ, నవంబరు 6: రష్యాలో జరిగిన కమ్యూనిస్టు విప్లవము (అక్టోబరు విప్లవ విజయదినము) యీ నవంబరు 7 తేదీ అయింది. ఇది ఆ కమ్యూనిస్టు విప్లవ విజయమునకు 34 వ వార్షికోత్సవము. ఈ సందర్భమున సోవియటు రష్యా ప్రధాన మంత్రియైన జే. వి. స్టాలినుకు భారతప్రభుత్వ ప్రధాని పండిత నెహ్రూగారు యీ క్రింది రీతిగా సందేశమును పంపిరి:

అక్టోబరు విప్లవ విజయదిన 34 వ వార్షికోత్సవ సందర్భమున సోవియటు రష్యా ప్రధాన మంత్రియైన జే. వి. స్టాలినుకు భారతప్రభుత్వ ప్రధాని పండిత నెహ్రూగారు యీ క్రింది రీతిగా సందేశమును పంపిరి:

అక్టోబరు విప్లవ విజయదిన 34 వ వార్షికోత్సవ సందర్భమునకు భారత ప్రజల తరఫునను నేను స్వయంగానను మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలను జయవాదములను అందజేయుచున్నాను. మా దేశంతో మీరు నిరంతర సహకార సామరస్యము నే నిరంతరేచ్ఛతో ప్రపంచశాంతి రక్షణకు తోడ్పడుదగలరని నిరీక్షిస్తున్నాము.

స్టాలిను ప్రత్యుత్తరము: మీరు మాకు పంపిన శుభాకాంక్షలకు జయవాదములకు మీకు నేను కృతజ్ఞుడను. ప్రపంచశాంతి రక్షణకు మన ఉభయ రాజ్యాల సామరస్య సహకార విషయములో మీ అభిప్రాయములతో నేను ఏకీభవిస్తున్నాను.

హైదరాబాదు ఎన్నికల కార్యక్రమం

హైదరాబాదు, నవంబరు 5: రాబోవు ఎన్నికలకు అభ్యర్థులుగా నిలువనలచుకొన్నవారి నామినేషనన్లన్నీ ఈ నెల 15 లోపల దాఖలైపోవాలనీ, వాటి పరిశీలన 17-వ తేదీ జరుగుతుందనీ, తిప్పుకోవలచుకొన్నవారు 20-వ తేదీలోపల తిప్పుకోవచ్చనీ హైదరాబాదు రాజప్రముఖ్ నిజాముగారు నేటిదినం ఒక ప్రకటన జారీచేశారు.

అసామ్‌లో భూకంపము

షిలాంగ్, నవంబరు 6: నేటి ఉదయం 7 గంటలకు యిచ్చట భూమి నాల్గుసారులు కంపించింది. ఒకక్షణంలో భూమి రెండు అంగుళాల పర్యంతమును అదుగుతూనుండెను. నష్టం కలిగినట్లు తెలియరాదు.

మౌంట్‌బాటన్ దౌత్యం .... (13)

చేరికపత్రంపై క్షణక్షణానికి వైఖరి మార్చుకుంటూ వచ్చిన నైజాం

అలెన్ కాంబెల్ జాన్సన్

గవర్నమెంటుభవనం, న్యూఢిల్లీ, 8, నవంబరు, 1947, సోమవారం:

ఇంతవరకు కాశ్మీర్ వ్యవహారంలో పడివుండి, అంతా హైదరాబాదును విస్మరించారు. ఎవరి కోర్కెలో చూచినా కాశ్మీరే ఆడుతూ వుంటున్నందువల్ల హైదరాబాదు అందరి కన్నులకు మరుగున పడిపోయింది. అయితే స్వాతంత్ర్య దినోత్సవం జరిగిన పరిగ్గా 24 నెలల అనంతరం నిన్నటిరోజున మౌంట్ బాటెన్ నైజాంనుంచి వచ్చిన ఒక కొత్త ప్రతినిధివర్గాన్ని స్వీకరించవలసిన స్థితి ఏర్పడింది. ఈ ప్రతినిధివర్గంలో అంతా కొత్తవాళ్లు. మొయిన్ నవాజ్ జంగ్ అనే ఒకవ్యక్తి దీనికి నాయకత్వం వహించాడు. ఇత్తిహాదుల్ ముస్లిమీన్‌లో ఈయన మంచి పలుకుబడి వుంది. ఇక ఈ ప్రతినిధివర్గం ఆగమనంతో ఆగష్టు 15 నాడు కన్పించిన పరిష్కార చిహ్నాలుకూడా లోకలు ముడుచుకొని వెనక్కు తిరిగిపోయినట్లు కన్పించింది. కాశ్మీర్ ఇండియాలోచేరి, ఇండియా ఆక్రమణకు సైన్యాలను ఉరికించి,-మరి ఈ సైన్యాలను ఉరికించడం అసాధ్యం అని లోకం అంతా భావించారు.—ఎంతో చేసిన అనంతరం హైదరాబాదును గూర్చిన సమాలోచనలంటూ ఇంకా జరుగుతున్నాయంటే తే ఇంకా అసందర్భంగా కనపడుతుంది. అయినా అవి జరుగుతున్నాయి. అంతవరకు బాగానేవుంది. ఇంతకీ ఈ సంభాషణలు నిజంగా ఇంకా కొనసాగుతున్నాయంటే అందుకు మౌంట్ బాటెన్ పట్టుదల, మాంక్టన్ కృతి నిశ్చయబుద్ధి కారణాలని చెప్పక తప్పదు. ఈ ఇద్దరి బలవంతం అంటూ లేకపోతే, ఈ పాటికే ఇవి చెడిపోయి వుండేవి. ఇప్పుడు ఇవి చెడిపోకపోయినా, పరిస్థితి అందుకు భిన్నంగా ఏమీలేదు. నైజాం ఈ ప్రతినిధి వర్గాలద్వారా ఏమన్నా సాధించగల్గాడా అంటే, భారత ప్రభుత్వానికి ఆయనయందు అదివరకు నమ్మకం అంటూ ఏమన్నా వుంటే, దాన్ని పోగొట్టుకు నేటంతే మేరకు మాత్రమే ఈ సాధన పనికివచ్చింది. ముఖ్యంగా పటేల్‌కు నైజాంలో వున్న నమ్మకం పూర్తిగా తొలగిపోయింది. ఇక వీరి మధ్య సంబంధాలు పూర్వంలాగా వుంటాయని అనుకు నేందుకు ఆస్కారం ఏమీ కన్పించడం లేదు.

నేను, ఇస్మే, లండన్ వెళ్ళినప్పుడు మౌంట్‌బాటన్ తన శక్తియంతా వినియోగించి, చేరికకు, సహకారానికి మధ్యవున్న అంతరాన్ని పంపుచితి పరుద్దామని మధ్యస్థత్వం వహించి గట్టిగా పనిచేసారు. ఇందులో ఆయన ఎంతదూరం పోయివారంటే,, ఒక కాగితాన్ని పుచ్చుకొని, అందులో ఏదో వ్రాసి. దీంట్లో ఏదివుంటేదాన్ని అంగీకరించండి అని ఇరువర్గాలవారికి సూచించేటంతవరకు పోయివారు. ఇట్టి దాన్ని ఇరువర్గాలవారు అంగీకరించే సావకాశంవుంది. పటేల్ అందులో 'చేరిక' ను గూర్చిన విషయం వుందను కోవచ్చు. నైజాం సమావాసాన్ని గూర్చి వుందనుకోవచ్చు. ప్రయత్నం ఇల్లాఘలించవచ్చు. కాని ఈప్రయత్నం గూడా తిక్కిన ప్రయత్నాలు పట్టేపదారికే పట్టింది.

ఇక మౌంట్ బాటన్‌కు నైజాంను గూర్చి ఒక రూఢియైనభావం ఏర్పడిపోయింది. మాక్టన్ వున్నంతవరకే, ఈయన, ఎవరన్నా, ఏదన్నా, మంచిమాట చెప్పితే వింటాడు. అతర్వాతి వినకపోవచ్చు అన్న నమ్మకం మౌంట్ బాటన్‌లో బలిసింది. అందువల్ల వి. పి. ని హైదరాబాదుకు పంపి, సమాలోచనలు అక్కడే కొనసాగేటట్లు చూస్తే బాగుంటుందన్న ఆలోచనకు వచ్చి, అందుకు గట్టిప్రయత్నం చేయడం ప్రారంభించాడు. ఇక్కడ వీరిని, అక్కడ వారిని గూడా ఇందుకు ఒప్పించి, వి. పి. ని ప్రయాణానికి సిద్ధంచెయ్యాలి వుంటగా, లేపు ప్రయాణమవగా ఇవ్వాళ్లే, అంతికుముందు ఇందుకు ఒప్పుకున్న నైజాం, ఈ ఏర్పాటును తాను పరిహరిస్తున్నట్లు వర్తమానం చేసాడు. వి. పి. గనుక హైదరాబాదుకు వస్తే, ప్రదర్శనలు, ప్రతి ప్రదర్శనలు జరుగుతాయని, అట్లా జరగడం తన కిష్టంలేదని కారణాలు చూపాడు. నైజాం ఈ తిరస్కృతి, పటేల్ దీనికి ఇచ్చిన సమాధానం, ఈ రెండు ఈ సంభాషణలు కొనసాగడానికి వున్న అవకాశాలను పూర్తిగా ఒక కొలిక్కి తెచ్చేందుకు సమర్థమైనవిగా వున్నాయి.

యథాస్థితి సమాధానం ముసాయిదా

ఈ పరిస్థితులలో మౌంట్‌బాటన్ మాంక్టన్‌ను ఒకసారి ఢిల్లికి రావలసిందని, తన ఇంట్లో ఆతిథ్యం స్వీకరించవలసిందని ఆహ్వానించాడు. అక్టోబరు 10 వ తేదీనాడు మాంక్టన్ ఈ ఆహ్వానానికి సమాధానంపంపిస్తూ, నైజాంతో ఇండియా గనుక ఒక సంవత్సరం కాల పరిమితిగల యథాస్థితి సమాధానాన్ని ఒకదాన్ని చేసుకోవచ్చే, తాత్కాలికంగా, చేరికనుగూర్చిన ఇంకేమీ కొరికో పెద పెడుతుందని, నైజాం ప్రతిపత్తికి భంగం రాదని ఒక ప్రతిపాదనను గూడా చేసాడు. ఈ ప్రతిపాదనలను చేత్రోపుచ్చుకొని, ఈ సంభాషణల నిమిత్తం భారతి ప్రభుత్వం పెట్టిన రెండు నెలల గడువును, మరికొంతి కాలంపాటు పొడిగించేటట్లు మౌంట్ బాటన్ చూడగల్గాడు. ఆ తరువాతి మరో రాయబారాలు, మరో లేఖలు, మరో పాగాలు ప్రారంభమైనాయి. మళ్లీ ఇవి లెక్కిపోయే పరిస్థితులూ ఏర్పడ్డాయి. ఈ పరిస్థితులలో, ఆక్టోబరు 22 వ తేదీనాడు, యథాస్థితి సమాధానం ముసాయిదాను ఒక దాన్ని తయారుచేసి, అందులో అవసరమైన మార్పులుచేసి, ఈ సమాలోచనలు తెగిపోకుండా వుండగలందులకు మరో ప్రయత్నం జరిగింది. ఈ సమాధానం వి. పి. కి నచ్చింది. నైజాం ప్రతినిధి వర్గానికి అంగీకారయోగ్యంగా కన్పించింది.

ఇది కుదిరిన వెనువెంటనే నిజాం ప్రతినిధివర్గం హైదరాబాదుకు ప్రయాణమై వెళ్లిపోయింది. ఆ సాయంత్రమే నైజాం దాన్ని చూచాడు. అది ఆయనకు నచ్చినట్లు ఏమీ కన్పించలేదు. అందువల్ల తన ప్రభుత్వం ముందు దాన్ని ఉంచడానికి నైజాం నిశ్చయించుకున్నాడు. ఆ తర్వాత మూడు రోజులు దీన్ని గూర్చి ఆ ప్రభుత్వం చర్చించింది. హైదరాబాదు ప్రతినిధి వర్గం గూడా ఈ మూడురోజుల సమాలోచనలకు హాజరైంది. ఆఖరికి అక్టోబరు 25 వ తేదీ నాడు 8 పిట్ట మెజారిటీతో నిజాం ప్రభుత్వం నైజాంను ఇక ఆలస్యం చేయకుండా, మార్పులు తికం పెట్టకుండా పూర్తికున్నాడు.

"రాష్ట్రం ఆహారసమస్యా పరిష్కారానికి చేయకల్గినదంతా చేస్తాం"

ముఖ్యమంత్రికి ప్రధాని నెహ్రూ హామీ

మద్రాసు, నవంబరు 7: "వచ్చే ఏడు ఇంకా గడ్డుగా ఉండవచ్చునని మీరు సూచిస్తున్నారు. తప్పకుండా దూరం ఆలోచించి మనం ప్లానులు వేస్తాము. ఎంతప్లాను వేసినా మనకు ఇప్పుడు కావలసిన బియ్యం అంతా విదేశాలనుంచి రాదు. బియ్యం భోజన పద్ధతులు మార్చుకోవడమే నిజమైన ప్లానింగు. యుద్ధకాలంలోను, తదనంతరమున్నూ, ఐరోపాలోని దేశాలన్నీ ఆ విధంగా మార్చుకోక తప్పిందిగాదు. నిజపరిస్థితిని గ్రహించకుండా మనం చిరకాలం ఈరోజు ప్రపంచంలోజీవించలేము. మీ ఉత్తరాన్ని ఆహారమంత్రికి పంపిస్తున్నాను. మాకు చేతనైనంతా మేము చేస్తాము" అని భారతిప్రభుత్వ ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ అక్టోబరు 29 వ తేదీన మద్రాసు ముఖ్యమంత్రి 27 వ తేదీన వ్రాసిన లేఖకు సమాధానంగా తెలియచేశారు.

భారతప్రధాని వ్రాసిన లేఖాంశములు ఇట్లున్నవి:- "మీరు అక్టోబరు 27 వ తేదీన వ్రాసిన జాబును చూచితిని. చెన్నరాష్ట్రంలోని ఆహార దుస్థితిని గూర్చి మీరువ్రాసిన సంగతులు చూచి నప్పుడు నామనస్సు చాలా భేదపడినది. ఈమధ్యన పడినవానలవల్ల పరిస్థితి కొంత కొంతమెరుగైందని తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వం మీకు చెయ్యగల్గినంత సహాయం చేస్తుంది. అందులో సందేహం లేదు. కానివిదేశాలనుంచి ఇంకా బియ్యం తెప్పించండి. అని వేళాపాళా లేకుండా సలహా చెప్పేవాళ్ల ధోరణి నాకు అర్థం కాకుండా వుంది. విదేశాలనుంచి దిగుమతి చేయిందడానికి వీలైనంత ఎక్కువగా ధాన్యం దిగుమతి చేయిస్తున్నాము. ఆ విధంగా చేయుం డగూడా కృషిచేయగలము బర్మాలో ఈ యేడాది పంట సరిగా లేదు. అందువా వేసినంతగూడా పండదనీ, లోగడ మనకు రవాణాచేస్తామన్న ధాన్యపుకోటాను పూర్తిగా సంపలేమనీ, కొద్దిగా తగ్గించి పంపవలసి వుంటుందనీ బర్మాప్రధాని నాతో చెప్పాడు. కనుక బర్మానుంచి రావలసిన బియ్యమే రానందుకుంటుంటే ఇంకా ఎక్కువ తెప్పించండి అని అడిగటం ఏమిటి? మనకు ఉంటే చిక్కులన్నీ బర్మాప్రధానికి తెలియచేశాను."

బియ్యం తక్కువగా ఉన్నందున ప్రజల్లో అసంతృప్తి చెలరేగిందని తాము తెలిపినారు. మా చేతనైనంతా మేము చేసాము. అయితే మీరు అడిగినంత ధాన్యం మనకు సరఫరాచెయ్యడం సంభవం గాదు. ఆత్మవంచనగాని, ప్రజలను మధ్య పెట్టడంగాని మంచిదిగాదు. ఏదిగాని ఎక్కడైగాని లేకపోతే ఊరికే ఆందోళనచేసి అసంతృప్తి తెలిపితే ఆకాశంనుంచి ఊడిపడదు. అవసరం వెతిమీదకువచ్చి, తిప్పనిపరి అయినప్పుడు భోజనపద్ధతులు మనం మార్చుకోక తప్పదని అనుభవంవల్ల గ్రహించి తీరాలి. తాపున్నూ, చెన్నరాష్ట్ర వాసులునూ యథార్థస్థితిని గ్రహించుకోండి. ఏదో మా దోషంవల్ల మీరు ఎక్కువ బియ్యం రానట్టుగా ఉహపడకండి."

మద్రాసు ముఖ్యమంత్రి లేఖ

అక్టోబరు 27 వ తేదీన మద్రాసు ముఖ్యమంత్రి భారతి ప్రధాన మంత్రికి వ్రాసిన లేఖాంశాలు:—

"ఇప్పటినుంచే ముందుకు ప్లాను వెయ్యాలనీ, వచ్చే ఏడాదికి తగినంతి పప్పులూలు తెప్పించుకోవాలనీ ఉభయ శాసనసభలలోని గౌరవ సభ్యులు సూచించారు. ఈ అభిప్రాయాన్ని గట్టిగా వాదించే ముత్తయ్యచెట్టిగారు ఈ ఏడాది ఏమో బర్మాలో పంట పుష్కలంగా ఉందని 18 లక్షల టన్నులదాకా పంట ఎగుమతికి ఉంటుందనీ, అందులో పదిలక్షల టన్నులైనా మనం తెప్పించుకోవాలనీ వాదించారు. బర్మా ప్రధాని ఢిల్లీలో ఉన్న సమయంలో ఇదివరకు జర్గిన ఒప్పందం ప్రకారం కేటాయించుకున్న 8½ లక్షల టన్నులకు మంచిబియ్యంఇప్పించమని అడిగాలని గౌరవ సభ్యులు సూచించారు. బియ్యం రేషను తగ్గించినందున దేశం అంతటా అసంతృప్తి నిండిఉన్నది. గ్రామప్రాంతాల్లో చాలా మందికి గోధుమ వాడకం తెలియదు. అందువల్ల ఎంతో గోధుమను తిరిగి ఇచ్చి వేశాం. అయితే అందువల్ల అదనంగా బియ్యం ఏమీ రాలేదు. అదివరకు ఇస్తామన్న 2 లక్షల టన్నులకు మంచి బియ్యం ఏమీ తేమని ఆహారమంత్రి చేసిన ప్రకటన ప్రజల్లో చాలా నిస్పృహను కల్గించింది. కేంద్ర ప్రభుత్వంలో ఈప్రభుత్వానికి గల పలుకుబడి ఇంతేనా అని సర్వత్రా గొలబయలు దేరింది. పత్రికల్లోను, సభలలోను, శాసన సభల్లోను విమర్శలు వెలిగిరిసి నవి. అందువల్ల ఆహార ధాన్యాల సరఫరా పెరిగితే సేగాని తీవ్రమైన పరిస్థితిని మేము ఎదుర్కొనవలసి ఉంటుంది."

"నైరృతి వర్షపవనం కొంత విఫలమైంది. వాయవ్యవర్షపవనం ఒక పక్షం రోజులు ఆలస్యమైంది. వచ్చే ఏడాది మా ఆహారస్థితి సరిగ్గదుగా ఉంటుందని భావించడమే కష్టమైపోయింది. అందువల్ల ముందుచూపుతో వ్యవహరించవలసి ఉన్నది. వచ్చే ఏడాది ఇంకా గడ్డుగా ఉంటుందనే దృష్టితోనే ముందుగా సిద్ధమై పప్పులు తెప్పించుకోవలసి ఉంటుంది. 9 టన్నులు బియ్యం మూడుటన్నులు ఇతర ధాన్యాలు ఇచ్చే దృష్టిలో, వర్షపవనం సరిగా ఉంటుందనే అంతా వాళ్లు మాకు వచ్చే ఏడాదికి ఆరులక్షల టన్నుల బియ్యం, 1½ లక్షల టన్నుల గోధుమ 1½ లక్షల టన్నుల పైలో అవసరం. తాము ఈసందర్భంలో చేయుగల్గినదంతా చేస్తానని అభిస్తున్నాను

భోజన పద్ధతుల మార్పు నెహ్రూ ఆదర్శం

మద్రాసు, నవంబరు 7: "నానాటికి బియ్యపు అన్నమే రుచి అనిపించిన దేశంలో స్థితినిబట్టి దాన్ని వదులుకోక తప్పిందిగాదు. ప్రజలు అవసరాన్నిబట్టి అలవాట్లు మార్చుకోక తప్పదు'అని భారత ప్రధాన మంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ మద్రాసు ముఖ్య మంత్రికి వ్రాసిన లేఖలో ఉదహరించారని తెలుస్తోంది.

ముఖ్యమంత్రి భారతి ప్రధాన మంత్రికి వ్రాసిన లేఖాంశాలు:—

"ఇప్పటినుంచే ముందుకు ప్లాను వెయ్యాలనీ, వచ్చే ఏడాదికి తగినంతి పప్పులూలు తెప్పించుకోవాలనీ ఉభయ శాసనసభలలోని గౌరవ సభ్యులు సూచించారు. ఈ అభిప్రాయాన్ని గట్టిగా వాదించే ముత్తయ్యచెట్టిగారు ఈ ఏడాది ఏమో బర్మాలో పంట పుష్కలంగా ఉందని 18 లక్షల టన్నులదాకా పంట ఎగుమతికి ఉంటుందనీ, అందులో పదిలక్షల టన్నులైనా మనం తెప్పించుకోవాలనీ వాదించారు. బర్మా ప్రధాని ఢిల్లీలో ఉన్న సమయంలో ఇదివరకు జర్గిన ఒప్పందం ప్రకారం కేటాయించుకున్న 8½ లక్షల టన్నులకు మంచిబియ్యంఇప్పించమని అడిగాలని గౌరవ సభ్యులు సూచించారు. బియ్యం రేషను తగ్గించినందున దేశం అంతటా అసంతృప్తి నిండిఉన్నది. గ్రామప్రాంతాల్లో చాలా మందికి గోధుమ వాడకం తెలియదు. అందువల్ల ఎంతో గోధుమను తిరిగి ఇచ్చి వేశాం. అయితే అందువల్ల అదనంగా బియ్యం ఏమీ రాలేదు. అదివరకు ఇస్తామన్న 2 లక్షల టన్నులకు మంచి బియ్యం ఏమీ తేమని ఆహారమంత్రి చేసిన ప్రకటన ప్రజల్లో చాలా నిస్పృహను కల్గించింది. కేంద్ర ప్రభుత్వంలో ఈప్రభుత్వానికి గల పలుకుబడి ఇంతేనా అని సర్వత్రా గొలబయలు దేరింది. పత్రికల్లోను, సభలలోను, శాసన సభల్లోను విమర్శలు వెలిగిరిసినవి. అందువల్ల ఆహార ధాన్యాల సరఫరా పెరిగితే సేగాని తీవ్రమైన పరిస్థితిని మేము ఎదుర్కొనవలసి ఉంటుంది."

"నైరృతి వర్షపవనం కొంత విఫలమైంది. వాయవ్యవర్షపవనం ఒక పక్షం రోజులు ఆలస్యమైంది. వచ్చే ఏడాది మా ఆహారస్థితి సరిగ్గదుగా ఉంటుందని భావించడమే కష్టమైపోయింది. అందువల్ల ముందుచూపుతో వ్యవహరించవలసి ఉన్నది. వచ్చే ఏడాది ఇంకా గడ్డుగా ఉంటుందనే దృష్టితోనే ముందుగా సిద్ధమై పప్పులు తెప్పించుకోవలసి ఉంటుంది. 9 టన్నులు బియ్యం మూడుటన్నులు ఇతర ధాన్యాలు ఇచ్చే దృష్టిలో, వర్షపవనం సరిగా ఉంటుందనే అంతా వాళ్లు మాకు వచ్చే ఏడాదికి ఆరులక్షల టన్నుల బియ్యం, 1½ లక్షల టన్నుల గోధుమ 1½ లక్షల టన్నుల పైలో అవసరం. తాము ఈసందర్భంలో చేయుగల్గినదంతా చేస్తానని అభిస్తున్నాను

రష్యా - ఈజిప్టు సంబంధాలు

(1-వ పేజీ తరువాయి)

ప్రతికూల వ్యాఖ్యలకు ఇక్కడి రాజకీయ పరిశీలకులు ఖేదపడినవ ప్రాధాన్యం ఇస్తున్నారు. లోగడ ఎన్నో సందర్భాలలో ఈజిప్టురాజ్యాలలో నిషేధాలు ఏర్పడినప్పుడు కూడా, సోవియట్ యూనియన్ యిచ్చిన కిలియుగలుగుని ఈజిప్షియన్ వాయుకులు తెలిపించిన విషయం పరిశీలకులు గుర్తుకు తెస్తున్నారు.

"అల్ మిస్రి" వ్యాఖ్య

ప్రముఖదన పత్రిక "అల్ మిస్రి" ఈరోజున ఇలా వ్రాసినది: నిన్న జనరల్ అసెంబ్లీ సమావేశంలో సైనా వ్రాతినిధ్యం సమస్యపై ఈజిప్టు సోవియట్ ప్రతిపాదనను బలపరిచింది. ఇది ఈజిప్టు విధానంలో నిశ్చయమైన మార్పును సూచిస్తున్నది. ఈజిప్టు ఇంతవరకు జాతీయవాది చైనాకే బలపరుస్తూవచ్చింది. ఈజిప్టుతో నిరాకరణ సంధి జరుగుకోవడానికి రష్యా సంసిద్ధంగా ఉన్నట్లు వచ్చిన వార్తలన్నీ నిజమైనవి. న్యూయార్క్‌లో ఏర్పడిన క్లిష్ట పరిస్థితి ఆధారం చేసుకుని, సోవియట్ యూనియన్ అరబ్ రాజ్యాలకు సహాయం చేయవచ్చు."

కెయిరోలో రాయబారాలు

స్వతంత్రి దినపత్రిక 'అల్ అహ్రామ్' ఇలా వ్రాసింది: "కెయిరోలోని సోవియట్ మంత్రి ఈజిప్టు తాత్కాలిక విదేశాంగ మంత్రి ఇబ్రహీమ్ ఫరాస్ పాషాతో ఇటీవల చాల ప్రధానమైన రాయబారాలు జరిపారు. ఈసం భాషణల ఫలితంగా రష్యా, తూర్పు యూరపియన్ రాజ్యాలతో ఈజిప్టు వాణిజ్యం పెరగవచ్చు. వార్సాలోని ఈజిప్షియన్ ప్రతినిధి హోదా పెంచడం కూడా జరుగవచ్చు. ప్రస్తుతం వార్సాలో ఈజిప్టు కౌన్సిల్ జనరల్ కార్యాలయము, లెగేషన్ మాత్రం ఉన్నవి. ఈజిప్టు విదేశాంగ మంత్రి సాలాఎల్ దీన్ పాషా పారిస్‌లో సోవియట్ ప్రతినిధితో సంభాషణలు జరపడం కూడా పరిగణింపదగిన విషయం." బ్రిటనుతో రాజకీయ సంబంధాలు విచ్ఛిన్నం చేసుకొని, సోవియట్ కూటమి రాజ్యాలతో సంధులు జరుపుకోవాలని కొన్ని పత్రికలు ప్రభుత్వాన్ని అభ్యర్థించినవి.

సూడాన్ ప్రజల కోరిక

ఖార్టూమ్, నవంబరు 6: బ్రిటిష్ సైన్యాలు సైల్ నది లోయ నుండి వైదొలగాలని సూడాన్ ప్రజలు కోరుతున్నారని తెలియవస్తున్నది. ఇక్కడ నూతనంగా స్థాపించబడిన "ప్రతిఘటనాపక్షం" యిటీవ్నాలో జరుగుతున్న శాంతిసమావేశానికి ఒక శాంతి వార్త పంపినది. సూడాన్ ఈజిప్టుతో కలియాలనికోరుతున్నామని, ఇక్కడ నూతనంగా స్థాపించబడిన "ప్రతిఘటనాపక్షం" యిటీవ్నాలో జరుగుతున్న శాంతిసమావేశానికి ఒక శాంతి వార్త పంపినది. సూడాన్ ఈజిప్టుతో కలియాలనికోరుతున్నామని, ఇక్కడ నూతనంగా స్థాపించబడిన "ప్రతిఘటనాపక్షం" ప్రాతినిధ్యం వహిస్తున్నది.

బహిష్కరణోద్యమం

ప్రపంచంలోని ముహమ్మదీయులందరు బ్రిటిష్‌వారిని బహిష్కరించే ఉద్యమం త్వరలో ప్రారంభం కావచ్చునని అల్ అజార్ విశ్వవిద్యాలయ ప్రతినిధి ఒకరు ఈరోజున ప్రకటించారు. విశ్వవిద్యాలయ రెక్టార్ షేక్ ఇబ్రహీమ్ ఈసందర్భంలో ప్రపంచ ముస్లిములకు ఒక విజ్ఞప్తి చేయవచ్చు.

"ప్రభుత్వం జాతీయ విమోచనోద్యమం కొనసాగించవలసినదే. లేకపోతే ప్రజలు ప్రభుత్వాన్ని ఇతర అడ్డంకులనుకూడా తొలగించి స్వయంగా ఆ ఉద్యమం కొనసాగించగల"రని జాతీయ సోషలిస్టుపక్ష నాయకుడు అహ్మద్ హుస్సేన్ ఈజిప్టు ప్రభుత్వానికి సూచించారు.

సూయజ్ కాలువ ప్రాంతంలో నిన్న ఇరువురు బ్రిటిష్ కాపలా సైనికులపై ఈజిప్షియన్ విధ్వంసకారులు ఈరోజున తుపాకి కాల్పులు జరిపారు.

బ్రిటన్ లేఖ

లండన్, నవంబరు 6: "1936 ఆంగ్లో-ఈజిప్షియన్ సంధి ఇంకా అమలులోనే ఉన్నట్లు బ్రిటన్ పరిగణిస్తున్నది. ఏ ఒకపక్షమైనా స్వతంత్రించి సంధులు రద్దుచేయవచ్చునే సిద్ధాంతం అంగీకరిస్తే ప్రపంచదేశాల సమ్యక్ సంబంధాలు విచ్ఛిన్నం కాగలు"నని తెలియపరుస్తూ బ్రిటిష్ ప్రభుత్వం ఈరోజున ఈజిప్టుకు ఒక లేఖ పంపినది. కెయిరోలోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవన్సన్ ఆ లేఖను ఈజిప్టు ప్రభుత్వానికి అందచేశారు. ఆంగ్లో-ఈజిప్షియన్ సంధిని రద్దు చేస్తూ అక్టోబరు 28 వ ఈజిప్టు పంపిన లేఖకు ఇది సమాధానం.

కాలువప్రాంతంలో తీవ్రత

కెయిరో, నవంబరు 6: గత కొలది రోజులలో సూయజ్ కాలువ ప్రా

చేనేత పరిశ్రమోత్పత్తి

శ్రీ మెహతాబ్‌గారి సలహా

మద్రాసు, నవంబరు 7: చేనేత పరిశ్రమలంటి కుటీర పరిశ్రమలలో కొన్ని అపూర్వ రకాలను ఉత్పత్తి చేయాలని తాత్రియ పడకుండా గులభంగా విక్రయంకాగల కొన్ని ప్రత్యేక రకాలను ఒక స్థిర ప్రమాణానికి ఉత్పత్తిని పెద్ద ఎత్తున సాధింపయత్నించడం చాలా ముఖ్యమని కేంద్రప్రభుత్వ వాణిజ్యమంత్రి శ్రీ హరికృష్ణ మెహతాబ్ నూలు నిన్న సాయంత్రం చేనేత పనివారల సహకార సంఘములో ప్రసంగిస్తూ సలహా యిచ్చారు.

విదేశాలనుండి ప్రతి రాబోవు సంవత్సరం మిల్లులకి రప్పించడ మున పని ఆ పద్దుకు అందినతోడనే చేనేత పనివారికి కావలసినంత నూలు లభించు పని శ్రీ మెహతాబ్‌గారు చెప్పారు.

శ్రీ మెహతాబ్‌గారు డిప్యూటి మంత్రి శ్రీ డి. వి. కళ్యాణ్‌కర్, మదరాసు పరిశ్రమలమంత్రి శ్రీ సి. పెరుమాళ్‌స్వామి రెడ్డిగార్లతో వచ్చి సంఘంవారు ప్రదర్శించిన చేనేత వస్త్ర విన్యాసాలు తిలకించారు. చేనేత పరిశ్రమ కార సంఘము విశేషముగా సున్నితమైన రకాలను ఉత్పత్తి చేయటానికి పూనుకుండా తువాళ్లు కండువాలు దుప్పటి, తెరసుడ్డలు విరివిగా ఉత్పత్తిచేసి విదేశాలకు ఎగుమతి చేయవచ్చని అధికారులకు సూచించారు.

సంఘాధ్యక్షుడు శ్రీ యం. డి. సోనప్పగారు మంత్రిగారికి ఒక విజ్ఞప్తి పత్రము అందజేస్తూ చేనేత పరిశ్రమ ముఖ్యముగా తమ సంఘము నెదుర్కొంటున్న యిబ్బందులను వివరించారు రాష్ట్రంలో చేనేత పనివారికి అవసరమైన తిక్కుడు నెంబరు నూలు సప్లయి యగుటకు ప్రభుత్వం చర్యతీసుకోవాలని, యీ రాష్ట్రంలో మిల్లుల ఉత్పత్తి అయ్యేనూలు యీ రాష్ట్రానికి ప్రత్యేకించాలని చేనేతశాస్త్రాలమెత్తం ఉత్పత్తిలో మూడోవంతును ప్రభుత్వ శాఖల నిమిత్తం కొనునట్లు ప్రభుత్వం చేసిన హామీను అమలు పరచాలని కోరారు.

శ్రీ మెహతాబ్ సమాధానమిస్తూ, యిలా అన్నారు విదేశీయ ప్రత్తిధర అస్థిరంగా వుంది 1952 సంవత్సరం మునకి భారతి భారతికి కావలసిన ప్రత్తి యావత్తు రప్పించటానికి ప్రయత్నం జరుగుతోంది. ఆప్రతి రాగానే ధర స్థిరపడడమే గాకుండా చేనేతి వారికి నూలు సప్లయి కూడా ఎక్కువగా లభించటానికి వీలవుతుంది. ఇవేవల కొన్ని నెలలుగా విదేశీయ దూది ధర అస్థిరముగా వుండినందున మిల్లులు ఎక్కువ ధర కలిగిన ప్రత్తిని తొందరగా వాడివేయాలనే ఉద్దేశ్యంతో సన్నరకం నూలునుమాత్రం ఉత్పత్తి చేస్తున్నవి. అందువల్ల తిక్కుడు వరకం నూలు ఉత్పత్తి కావలసినంత జరగ లేదు. రాబోయే సంవత్సరం ధరలు స్థిరపడేటప్పుడు కావలసినంత తిక్కుడు వరకం నూలు ఉత్పత్తి కావటానికి అవకాశం కలిగి చేనేత పరిశ్రమ అవసరాలను తీర్చటానికి కూడా పాటుకాలం ఏర్పడవచ్చు."

ఉత్పత్తిలో మూడోవంతును ప్రభుత్వం కొనడంగూర్చి ప్రస్తావిస్తూ ఒక రకముగా శాఖకి ఎక్కువగా వస్త్రముల సప్లయి కావలసి యుండునని చేనేత పరిశ్రమవారు సప్లయిచేసే రకాలు కొన్ని సందర్భాలలో మన్నుకు సరిపడ నంగా నుండకపోవడం విశేషకాలం ఉపయోగపడకుండానుండే కారణంవల్ల ధైర్యం చేసి యీ పద్దుకును ప్రభుత్వం కొనలేకున్నదని మెహతాబ్‌గారు చెప్పారు చేనేత పరిశ్రమదారు తమ రకాలను సుస్థిరప్రమాణం కలిగి యుండేట్లు తీయగలుగేయ యత్నించవలెనని సలహా యిచ్చారు.

మదరాసు రాష్ట్రం మిల్లులలో ఉత్పత్తిఅయ్యేయావత్తు నూలు రాష్ట్రానికి ప్రత్యేకించాలనే కోర్కెను తీర్చటానికి కొన్ని యిబ్బందులున్నాయని వివిధ రాష్ట్రాల అవసరాలను తృప్తిపరచుటకు ప్రభుత్వం చర్యతీసుకోవాలని, యీ రాష్ట్రంలో మిల్లుల ఉత్పత్తి అయ్యేనూలు యీ రాష్ట్రానికే ప్రత్యేకించాలని చేనేతశాస్త్రాలమెత్తం ఉత్పత్తిలో మూడోవంతును ప్రభుత్వ శాఖల నిమిత్తం కొనునట్లు ప్రభుత్వం చేసిన హామీను అమలు పరచాలని కోరారు.

శ్రీ మెహతాబ్ సమాధానమిస్తూ,

బి. ఐ. ఎస్. ఎన్. కం. లి.
మద్రాసు-నాగపట్నం-పెనాంగ్-సింగపూర్
ఎస్. ఎస్. "పజూంగ్"
మద్రాసు నుండి బయలుదేరు తేది 1951 నవంబరు 9
నాగపట్నం నుండి బయలుదేరు తేది 1951 నవంబరు 10
ప్రయాణము చేయుటకోసం ఉ. 6 గంటల తరువాత నరుకులు లోడింగు తీసుకుంటారు.
స్టీమరు యొక్కవంపిన యేర్పాట్లు :-
మద్రాసునుండి: 9-11-51 బట్టులేని తరగతులకు ఉ. 10 గంటలకు, పెలాను ప్రయాణీకులు వైద్యపరీక్షకు, స్టీమరులో యొక్కటకు ను 12 గంటలు ముందు కాకుండగను 1 గంట దాటకుండను హాజరు కావలసినదిగా కోరబడుచున్నారు
నాగపట్నమునుండి: 10-11-51 తేది బట్టులేని తరగతికి ఉ. 6 గం. పెలానుకు ఉ. 8 గం.
మద్రాసునుండి ప్రయాణంచేయు ప్రయాణీకులు 9-11-51 తేదిని మధ్యాహ్నము 1 గంట తరువాత వచ్చినయెడల వైద్యపరీక్షకు ఆలస్యమగుటకు అందువల్ల వారు స్టీమరులో యెక్కుటకు అనుమతింపబడరు
పెనాంగు, సింగపూరు పోర్టు హెల్త్ రెగ్యులేషనుల ప్రకారము, ప్రయాణీకు లందరు స్మాల్పకమునకు వాక్సినేషను కలరాకు ఇనాక్యులేషను వేయించుకొన్నట్లు ఇంటర్నేషనల్ సర్టిఫికేట్ పొందుపరచి లేదా మునిసిపల్ హెల్త్ ఆఫీసరుచే వ్రాయ పరచబడిన ప్రమాణపత్రికను యుండవలెను.
బిన్నీ & కో (మద్రాసు) లిమిటెడ్,
7 ఆర్మీనియన్ వీధి,
మద్రాసు.
మధుర కంపెనీ లిమిటెడ్,
ఫస్టు లైన్ బీచి రోడ్డు,
నాగపట్నం

స్నానపు - వేళ....
... శాంత స్వభావము!

ఆ బాల ఎప్పుడూ అంటే-స్వభావమే అది—
ఎండాకాలపు వేడిమిలో కాకపోయినా—
అంగుళల నే బహుళ ఆ బిడ్డ అంతమంచి స్వభావం కలది.

ఆ బాల అంత ముద్దుబిడ్డగా ఎలా వున్నదనే ప్రశ్నల కన్నిటికీ జవాబు, మంచి ఆహారం, సమాహారము, అనగా నాశ్ బిడ్డల ఆహారము.

నాశ్ బిడ్డల ఆహారము అధునాతన ఆరోగ్యపద్ధతులలో తయారుచేయబడి ఇండియాలోని సోల్ ఏజంట్లకొరకు స్వీడెన్‌లో స్వీడిష్ మిల్కు ప్రాడక్ట్సు లిమిటెడ్ వారిచే తయారుచేయబడినది.

ప్రశస్తమైన ఆహారం
బిడ్డలను
ప్రశస్తంగా పెంచుతుంది

సోల్ ఏజంట్లు :
గ్రహాన్సు ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
మదరాసుకు డిస్ట్రిబ్యూటర్లు :
రాశా కెమికల్స్ లిమిటెడ్.
39, సెకండ్ లైన్ బీచి, మద్రాసు.
డిస్ట్రిబ్యూటర్లు.
సురయా బ్రదర్సు,
33, నేతాజీ సుభాష్ రోడ్డు, కలకత్తా.

చెన్నపురి ఆంధ్ర విద్యార్థుల విజ్ఞాన సమితి

విద్యార్థులకు డా॥ పట్టాభిగారి హితవు

మదరాసు, నవంబరు 6: ఆంధ్ర విద్యార్థులు తమ సంస్కృతి విజ్ఞానము పెంపొందించుకోవటంతోపాటు పరాయివారి సంస్కృతులలో విశిష్టమైన మంచిలనుకూడా గ్రహించి సమయోచితమవడానికి ప్రయత్నించడం మంచిది" అని డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు నిన్న ఆంధ్ర కాలేజీలో జరిగిన పురాంధ్ర విద్యార్థుల విజ్ఞానసమితి ప్రారంభ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ ఉద్ఘాటించారు

(పారంభమున సమితి అధ్యక్షులు శ్రీ ఏ. ఆనందరామ్రెడ్డిగారు డా॥ పట్టాభిగారికిని (ప్రారంభోపన్యాసకులైన శ్రీ జి. వి. సుబ్బరావుగారికి పుష్పగతి మొసగుచూ ఆంధ్రుల సంస్కృతి, వికాసమునకు, అభ్యుదయమునకు పాటుపడడమే సమితి ఆశయమని రాజకీయాలతో తమకేంటి సంబంధము లేదని చెప్పారు.

శ్రీ జి. వి. సుబ్బరావుగారు (ప్రారంభోపన్యాసము మొసగుచూ ఆంధ్రుల ప్రతిభ విజ్ఞానము విభ్రాంతి మైనదని ఆంధ్ర విద్యార్థులలో నిబిడీకృతమైయుండే (ప్రతిభను వికసింపచేసే ఉద్దేశ్యంతో సమితి చేస్తున్న కృషిని ప్రశంసించారు.

డా॥ పట్టాభిగారు మాట్లాడుతూ యిల్లా అన్నారు:

కాలేజీలలో (ప్రత్యేక భాషాసంఘాలు ఏర్పడి వ్యవహారించడం శ్రేయము అని కొందరు (ప్రశ్నించడం విని యున్నాము. ఆంధ్ర విద్యార్థులు తమ విజ్ఞానము సంస్కృతి అభివృద్ధిపరచుటకే నిమిత్తం (ప్రత్యేక సంఘముగా ఏర్పడడంలో తప్పులేదు. స్వతంత్రబుద్ధిని అభిమానించి పరాయిబిడ్డను అనాయాసతో దూస్తున్నామని అర్థం కాదు. ఆంధ్రులల్లో త్యాగం, ధైర్యం, సాహసం మొదలైన అనేక మంచి గుణములున్నాయి. అయినే అతిసరళులున్నామని అహంకారభావం కూడా ఉంది. అదిగాక మనలో ఉన్న యింకోలోపం సోమరితనం. ఆంధ్ర విద్యార్థులు అరవవారిని గాని, యితర భాషలవారిని గాని నిందించకుండా పరాయివారిలోని మంచిగుణాలను తెలిసికోటలను కూడా అలవరచుకోటానికి (ప్రయత్నించాలి. విద్యార్థులు వినయవిధేయతలు కలిగి ఉండాలి. మితవ్యయం చేయడం నేర్చుకోవాలి. ఆంధ్రవిద్యార్థుల సంస్కృతి వృద్ధికావాలంటే అన్నిభాషలలోని సాహిత్యాన్ని వారి సంస్కృతిని తెలుసుకోవడం మంచిది. ఆంధ్ర విజ్ఞానానికి సద్దిస్తూగా తిక్కన విజ్ఞానాలను కూడా తెలుసుకోవాలి"

శ్రీ (ప్రతాపచంద్రారెడ్డిగారు వందనము లర్పించుటతో సభముగిసింది.

బియ్యం బస్తాల గోనె సంచులు

మదరాసు, నవంబరు 6: (ప్రభుత్వం వారు రేషను దుకాణములకు సప్లయిచేసే బియ్యం బస్తాల పాతగోనె సంచులను మళ్లీ తీసుకొని ఉపయోగించేందుకు ఒక స్కీమును ఆలోచించి తయారుచేయవలసినపని మదరాసు రీజనల్ ఆహారకమిషనరు మహబూబ్ మియాన్‌గారికి ఒప్పచెప్పబడి యున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై డిప్యూటి ఆహారమంత్రి శ్రీ తిరుమలరావుగారు స్థానిక ఆహారశాఖాధికారులతో నిన్న చర్చ జరిపారు.

దక్షిణరేవుల్లో 45794 టన్నుల అమెరికా ధాన్యం దిగుమతి

మదరాసు, నవంబరు 6: ఇండియా (ప్రభుత్వ ఆహారమంత్రిత్వశాఖ లెక్కలు (ప్రకారం గతమాసం మదరాసు రేవులో 21908 టన్నుల గోధుమలు దిగుమతి అయింది. సెప్టెంబరులో 16500 ట. వచ్చాయి.

మొత్తంమీద 45994 టన్నుల అమెరికా ధాన్యం అక్టోబరు మాసమున దక్షిణ ఇండియా రేవులలో దిగినవి. అందు 14244 టన్నులు విశాఖలో 9642 టన్నులు కొచ్చిలో 21908 ట. మదరాసులో గిరుమతి అయినవి. సెప్టెంబరులో 60693ట.లు వచ్చాయి

సైనా, బర్మా, అర్జంటైనా, ఆస్ట్రేలియా, తాయిలాండు 84011 టన్నుల ఆహారధాన్యాలు అక్టోబరునెలలో దక్షిణ ఇండియా రేవులకు వచ్చాయి పైమొత్తంలో సైనాదేశం 22330 టన్నుల మైలో, బర్మాదేశం 16934 టన్నుల బియ్యం, ఆస్ట్రేలియా 2000 టన్నుల పండి, 2000 టన్నుల గోధుమలు, తాయిలాండు 13516 టన్నుల బియ్యం సంపనవి.

దేశమంతటా రాజకీయ ఖైదీల సత్యాగ్రహం

బొంబాయి, నవంబరు 6: "తమను (ప్రభుత్వాలు వెంటనే విడుదల చేసి ఎన్నికల్లో పాల్గొనవ నివ్వకపోతే గనుక అంతటిలోనూ ఉన్న రాజకీయ ఖయిదీలు త్వరలో సత్యాగ్రహం (ప్రారంభిస్తారు" అని బొంబాయి రాష్ట్రంలో ఉన్న రాజకీయ డిటెన్యూలు రాష్ట్ర (ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పిస్తూ హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

ఇట్లాగే ఇతర రాష్ట్రాలలోని డిటెన్యూలు కూడా తమతమ (ప్రభుత్వాలకు నివేదికలను సమర్పించారట డిటెన్యూలలో అధికభాగం శాంతి రక్షణ చట్టాలకింద నిర్బంధింపబడ్డ కమ్యూనిస్టులే.

ఆంధ్ర కాంగ్రెసు అభ్యర్థుల సమావేశం

(ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి ఆహ్వానం

విజయవాడ, నవంబరు 6: ఆంధ్రలో కాంగ్రెసు ఎన్నికల (ప్రచార కార్యక్రమము, విధివిధానాలు, మొదలైన విషయాలను చర్చించి నిర్ణయించేందుకు గాను, యీ 11వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఆంధ్ర రత్న భవనంలో (ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులైన పంజిత సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరుగబోవు పురపాలక సంఘ, శాసనసభ, పార్లమెంటు అంధ్ర కాంగ్రెసు అభ్యర్థులు, ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు కాంగ్రెసు టికెట్లపై ఎన్నికైన జిల్లాబోర్డు అధ్యక్షులు, మునిసిపల్ చైర్మన్లు, హోజరు కావలసిందిగా (ప్రదేశ్ కాంగ్రెసు (ప్రధాన కార్యదర్శి అల్లూరి సత్యనారాయణ రాజుగారు కోరుచున్నారు

బందరు తాలూకా కాంగ్రెసు కార్యవర్గం ఎన్నిక

బందరు, నవంబరు 6 ఈ తాలూకా కాంగ్రెసు సూతిన సర్వసభ్య సమావేశము నిన్న జరిగినది సూతిన కార్యవర్గమునకు శ్రీ పన్నెంటి పరమేశ్వరరావుగారు అధ్యక్షులుగను, శ్రీ భావరాజు వెంకటచలపతి రావుగారు ఉపాధ్యక్షులుగను శ్రీ కింగంచెట్టి నాంచారయ్యగారు (ప్రధాన కార్యదర్శి శ్రీ సమ్మెట వీరభద్రయ్యగారు సహాయ కార్యదర్శిగను శ్రీ తోట వెంకటసుబ్బయ్య తోట పేరుమాళ్లయ్య, పల్లమోతు వీర్రాజు మూడపురెడ్డి రామారావు, కర్రిరంకెట్టి కంచి వరదరాజులు కౌటరడ్డిస్వామి సుంగర సుబ్బారావు గార్లు సభ్యులుగా ఎన్నుకోబడిరి.

కాంగ్రెసునుండి కర్నూలుజిల్లా బోర్డు ఉపాధ్యక్షుని రాజీనామా

కర్నూలు, నవంబరు 8: ఈ జిల్లా బోర్డు ఉపాధ్యక్షుడు పి. హనుమంతరెడ్డిగారు కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యిస్తూ నిన్న, (ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి లేఖవ్రాశారు. కర్నూలు జిల్లాకు అనంతపురంజిల్లా అంతి జనసంఖ్య ఉన్నప్పటికి రాష్ట్ర శాసనసభ స్థానములలో ఒకటి తిక్కువ వచ్చినదని, ఈ జిల్లాను మూడుగాచేసి, కొంతి బళ్లారి కొంతిఅనంతపురంజిల్లాకు చేర్చారని భోగు తాలూకాకు, ఇంకో తాలూకా వారిని అభ్యర్థిగా నిలబెట్టారని, తన తాలూకాయైన పత్తికొండ తాలూకాకు ఒకే ఒక అభ్యర్థి నామినేషన్ పెట్టుకొన్నదనూ, దానిని బుట్టదాఖలుచేసి, కర్నూలు తాలూకా వారిని నియమించడం నియంతృత్వమనుని, హనుమంతరెడ్డిగారు తను లేఖలో తెలిపినట్లు తెలుస్తున్నది.

(స్వ. వి.)

తిరుత్తని నియోజకవర్గములో (ద్రవిడరాజగం దుష్ప్రచారం

తిరుత్తని, నవంబరు 1: తిరుత్తని-నగరి నియోజకవర్గమునుంచి రాష్ట్ర శాసనసభకు నిర్ణయించిన రెండు (జనరల్) (రిజర్వుడు) హరిజన స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులతో పోటీచేయుటకు తీవ్ర పన్నాహాలు జరుగుతున్నవి. అప్పుడే (ప్రచారం (ప్రారంభమైంది.

శాసనసభ - జనరల్ స్థానమునకు, (ద్రవిడరాజగం, (ద్రవిడ మున్నేట్రకజగం, తమిళవళర్చి సంఘముల మద్దతుతో స్వతంత్రపక్షాభ్యర్థివనుచు ఇ. యస్. త్యాగరాజ మొదలియారు అరవ ఆంధ్ర భవనములు, ఆంధ్రరాష్ట్ర పరిహర్తు విషయక తీర్మానాలను రేకెత్తించుచు తీవ్రముగా (ప్రచారము సాగిస్తున్నారు. చాలకాలముగా జిల్లా కాంగ్రెసు కార్యదర్శిగా (ప్రముఖపాత్ర వహించిన చిత్తూరు న్యాయవాది కె సి వెంకట్రాజుగారు కాంగ్రెసు పరాజితేనామానిచ్చి (ప్రకాశం (ప్రజాపార్టీ అభ్యర్థిగా (ప్రచారము సాగిస్తున్నారు యస్ వరదరాజ మొదలియారు చేసేతి పారిశ్రామికులు నైతుకూలీల పక్షపు అభ్యర్థిగా (ప్రచారము సాగిస్తున్నారు రిజర్వుడు హరిజన స్థానమునకు షెడ్యూల్డు కాస్టు ఫెడరేషన్ పక్షమున నాగిసెట్టి యతిరాజయ్యగారు, స్వతంత్రపక్షమున యం. వకివేలుగారు పోటీచేయుటకు నిర్ణయించుకొని (ప్రచారం సాగిస్తున్నారు. (స్వ. వి.)

కంట్రోలుదినుసుల డైరెక్టరుకు పారిశ్రామికుల నివేదిక

శ్రీ మువరం, కంట్రోలు దినుసుల డైరెక్టరు వి. విశ్వనాథ అయ్యర్ యిక్కడకు వచ్చిన సందర్భంలో పశ్చిమగోదావరిజిల్లా ఇనుము పుక్కు పరిశ్రమల పనివారల సంఘ అధ్యక్షుడు జి. శ్రీనివాసరాయణగారు ఒక నివేదికను సమర్పించారు. ఇనుము పుక్కు కోటాలు పెంచమనీ, వీటితో తయారైన వస్తువులపై ధరల కంట్రోలు అమలుజరుపవద్దని కోరారు. మన రాష్ట్రానికి 9 వేలటన్నుల యినుము కోటా కలకత్తానుంచి రాగానే సగటు ధరపరిగా అందరికీ సరిగా పంచలదని విశ్వనాథ అయ్యర్ సమాధానం యిచ్చారు.

పాలకొల్లు

గత 24 వ యిక్కడకు వచ్చిన కంట్రోలు దినుసుల డైరెక్టరు విశ్వనాథ అయ్యర్ గారికి పశ్చిమగోదావరిజిల్లా నరసాపురం తాలూకా కాంగ్రెసు పక్షాన తళ్ళపాలెం కిరణ్యా, నమతం వీరకోటయ్య, తళ్ళపంగాధరుడు, వీరరాగన్న, శిద్దాని కోటేశ్వరరావు (ప్రభృతులు ఒక నివేదిక సమర్పించారు.

ఈ జిల్లాకు అవసరమైన 20, 36, 40 నెంబర్లనూలు యికపై ఎక్కువగా సరఫరా చేయిస్తామనీ, ఇందు నిమిత్తం ఒక మిల్లుడిపో స్థాపిస్తామనీ అధికారి చెప్పారు. వినియోగదార్ల కోటాలపై హైకోర్టులో వున్న దావా ఫలితాన్ని బట్టి, వారి తీర్పు మేరకు అవసరమైన చర్యలు అమలుజరుపగల మన్నారు. నూలు ధరల తిగ్గింపు మొదలైన సమస్యలను (ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

చీరాల మైనర్ పంచాయతీ సభ్యుల నిరసన

అనుమతి సూచరంగా పురపాలక సంఘసమావేశం వాయిదా

చీరాల, నవంబరు 4. ఈ పురపాలక సంఘ సాధారణ సమావేశం, గత 31 తేదీన ధర్మవరపు అన్నపూర్ణ నాయకురాలి అధ్యక్షతన జరిగింది. (ప్రతి నెల ఆఖరు శనివారం పురపాలక సంఘ సమావేశమును జరపాలి అని నిర్ణయిస్తూ, లోగడ పురపాలక సంఘం ఆమోదించి 'జీవోలు' (ప్రకారం గత సోమవారంనాడు (అనగా 29 వ తేదీన) సమావేశం జరపవలంగుకు, ధైర్యక్ గారి ధర్మపట్ట అసమ్మతి సూచకంగా సభ్యులు వాయిదా వేయాలని రావుల శ్రీకేంద్రనాథంగారు సమావేశంలో (ప్రతిపాదన చేశారు. గత సోమవారం దీపావళిపండుగ; (ప్రభుత్వ సెలవుదినము అగుటచే, సమావేశం జరుగుటకు అవకాశం కలుగలేదని, యీరోజుండు (ప్రతి నెల ఆఖరు సోమవారం సమావేశం జరిపెదమని కనుక కేంద్రనాథంగారి (ప్రతిపాదనను తోసివేసెదనని, చైర్మన్ నాగేంద్రుడుగారు చెప్పారు.

"వాయిదా (ప్రతిపాదనను తోసివేయుటకు చైర్మన్ గారికి అధికారం లేదని కానిని ఓటింగుకు పెట్టాలని ఉపేంద్రనుప్తగారు అన్నారు. అంతట చైర్మన్ గారు వాయిదా (ప్రతిపాదనను ఓటింగుకు పెట్టగా 10 మంది అనుకూలముగా 9 మంది (ప్రతికూలముగా ఓటు చేశారు. (ప్రతిపాదన(ప్రకారం చైర్మన్ గారు సమావేశాన్ని వాయిదా వేశారు." (స్వ. వి.)

పురపాలక సంఘ సభ్యునిపై దావా

చీరాల, నవంబరు 8: ఈ పురపాలక సంఘసభ్యుడైన చేబ్రోలు కోటేశ్వరరావుగారి సభ్యత్వం చెల్లనేరదని, ఆయన పురపాలక సంఘ సభ్యుడుగా ఉండ నర్హుడుకాడని తీర్పు యివ్వవలసిందిగా ఈటూరి ఉపేంద్రనుప్తగారు గుంటూరు జిల్లాజడ్జి కోరుతూ దావా వేశారు. నుప్తగారు గూడా పురపాలక సంఘసభ్యుడు. (ప్రతివాది 'కౌంటర్' (జవాబు) దాఖలు చేయుటగానూ దావా యీరోజ తేదీకి వాయిదా వేయబడింది (ప్రతివాదికి సమన్లు కూడా అందజేయబడినవి.

దావా పిటిషన్‌లో వాది ఉపేంద్రనుప్తగారు యిలా తెలియజేశారు. (ప్రతివాది కోటేశ్వరరావుగారు స్థానిక జైహింద్ అచ్చాఫీసు భాగంలో. ఆ అచ్చాఫీసులో పురపాలక సంఘం తాలూకు అచ్చపనులు జరుగుతున్నవి. (ప్రతివాది కంట్రాక్టరుగాని మద్రాసు జిల్లా మునిసిపాల్టీల చట్టంలో 51 సెక్షన్ (ప్రకారం (ప్రతివాది సభ్యుడుగా ఉండుటకు అనర్హుడు".

లోగడ 31-7-51 తేదీన జరిగిన పురపాలక సంఘ సమావేశంలో, ఈటూరి ఉపేంద్రనుప్తగారు, మరి 8 మంది సభ్యులు కోటేశ్వరరావుగారి సభ్యత్వం చెల్లనేరదని ఆక్షేపణ తెచ్చారు. కోటేశ్వరరావుగారి సంజాయిషీ విన్న మీదట, ఆక్షేపణ తోసివేసి, యీ విషయం విచారించి పురపాలక సంఘానికి తెలుపవలసిందిగా కమీషనరు గారిని కోరడమైనది. తిరిగి ఆ విషయం పురపాలక సంఘదృష్టికి రానందున, నుప్తాగారు ఈ దావా వేసినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

సిమెంటు బ్లాక్‌మార్కెట్ నేరానికి 2 నెలల ఖైదు

శ్రీకాకుళం, నవంబరు 1: సిమెంటు బ్లాక్‌మార్కెట్ చేసిన నేరానికి, స్థానిక కమీషన్ వ్యాపారి శంకరి వెంకన్న అనే బరాటం వెంకట బాలకృష్ణమ్మగారికి, సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు 2 నెలల శిక్ష 200 రూపాయల జరిమానా విధించారు. (స్వ. వి.)

శ్రీకాకుళం ఫిర్కా అభివృద్ధి సమావేశం

శ్రీకాకుళం, నవంబరు 1: అమదాలవలస సమీపమున ఉన్న చిట్టివలసలో, యీ సాయంకాలం కలెక్టరు భగవాన్‌దాస్ గారి అధ్యక్షతన ఫిర్కా అభివృద్ధి సమావేశం జరిగింది. జిల్లా ఉద్యోగులు, గ్రామాభ్యుదయశాఖ డిప్యూటి డైరెక్టరు శ్రీ టి. వి. రాఘవరావుగారు పలువురు (ప్రముఖులు వచ్చారు.

శ్రీ వేదవతి నరసింహంగారు 10, 15 గ్రామాలకు కేంద్రంగా ఉన్న చిట్టివలసలో (గ్రామీణ పోస్టాఫీసు, సబ్ తాలూకా కేంద్రము, గ్రామ వైద్యశాలలు యేర్పాటుచేయాలని, సోర్గు పేయించాలని అర్థించారు. ఈ విషయాలు (ప్రభుత్వం ఆలోచించగలదని కలెక్టరు గారన్నారు.

ఆటల పోటీలో నెగ్గినవారికి బహుమతు లివ్వబడెను. (స్వ. వి.)

"బహుభాషలవారు ముద్రాసే ఆంధ్రరాజధానిగా ఉండాలి"

స్వామి సీతారాము కాశీశ్వరరావుగారి సూచన

విజయవాడ, నవంబరు 6: నిజాంరాష్ట్ర ఆంధ్రసభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, స్వామి సీతారాము తమను (గ్రాసిన లేఖకు సమాధానమిస్తూ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నిర్వివాదమైన మెజారిటీ జిల్లాలతో - బళ్లారిలోని మూడు తాలూకాలుతో సహా - వంటనే ఆంధ్ర రాష్ట్రం యేర్పాటుకావాలని, విశాలాంధ్రపరగూ, ఆంధ్రరాజధాని మద్రాసులో నే ఉండాలని సూచించారు.

స్వామి సీతారాం, కాళేశ్వరరావుగారికి (వాసిన లేఖలో యిలా తెలిపారు "ఆచార్య వినోబాభావే యీ 18 వ తేదీ వాటికి ఢిల్లీకి చేరుకుంటారు. మద్రాసు నగరాన్ని, తిరితిరి వివాదగ్రస్తమైన (ప్రాంతాలను, మధ్యవర్తి పరిష్కారానికి కదలాలనీ, ఆ మధ్యవర్తిని గూడా భారతి(ప్రధాని నియమించాలని, మిగతా నిర్వివాదమైన జిల్లాలలో ఆంధ్ర రాష్ట్రం యేర్పాటుచేయాలని ఆయన (ప్రధానమంత్రి నెహ్రూకు సూచిస్తారు. మద్రాసునగరం విషయం గూడా (ప్రధానమంత్రి నెహ్రూ నిర్ణయానికి వదలివేస్తే నే బాగుంటుందని నా అభిప్రాయం. ఈ సూచనతోనే మీరు యేకీభవిస్తారని అనుకొంటున్నాను."

ఇందుకు కాళేశ్వరరావుగారు సమాధానమిస్తు యిలా అన్నారు.

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధీనమంగున్న నిర్వివాదమైన జిల్లాలతో- శ్రీకాకుళం, విశాఖపట్నం, తూ॥ గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, బళ్లారి జిల్లాలోని ఆదోని, ఆలూరు, రాయదుర్గం తాలూకాలు పహా - వెంటనే ఆంధ్రరాష్ట్రం యేర్పాటు కావాలి.

గవర్నరు, శాసనసభ, పెద్దకేబినెట్ రాష్ట్ర (ప్రభుత్వ కార్యాలయాలు మొదలగు వాటితో సహా, ఆంధ్ర రాష్ట్ర రాజధాని, విశాలాంధ్ర పరకూగాని, లేక ఆంధ్ర శాసనసభ కొత్త రాజధానిని నిర్ణయించే వంతి వరకూగాని, మద్రాసు లోనే ఉండాలి. మద్రాసు నగరాన్ని పూర్తిగా గాని, లేక నగరంలో కొంతిభాగాన్ని గాని, ఆంధ్ర రాష్ట్రంలో చేర్చడమూ, లేక నగరాన్ని కేంద్ర (ప్రభుత్వ పరిపాలనక్రింద ఉండే 'సి' తరగతి రాష్ట్రంగా నిర్మించడమూ అన్న విషయాన్ని (ప్రధాని నెహ్రూ నియమించే మధ్యవర్తే పరిష్కరించాలి. ఆంధ్ర రాష్ట్రానికి ఎంతి పక్షపరిహారం యివ్వాలో గూడా మధ్యవర్తే పరిష్కరించాలి. (ప్రధాని నెహ్రూ, యేర్పాటు చేసే పరిహార్దు సంఘం, ఆంధ్రఒరిస్సా రాష్ట్రాలకు, ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాలకు, ఆంధ్ర తమిళ రాష్ట్రాలకు, శాశ్వతి పరిహార్దును నిర్ణయించాలి."

(పి. టి. ఐ)

చీరాల నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి

చీరాల, నవంబరు 6: మద్రాసు రాష్ట్ర శాసనసభకు చీరాల నియోజకవర్గంనుండి యస్. బెంజిమిన్‌గారిని కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించినట్లు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఢిల్లీ నుండి అధికారికంగా, యివాళ బెంజిమిన్‌గారికి వర్తమానం పంపారు. స్వ. వి.

రాజంపేటలో సోషలిస్టు అభ్యర్థి

విజయవగరం, నవంబరు 1: బి. రత్నసభాపతిగారిని రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు, కడపజిల్లా రాజంపేట నియోజకవర్గంనుండి సోషలిస్టుపార్టీ అభ్యర్థిగా నిర్ణయించినట్లు, ఆంధ్ర సోషలిస్టుపార్టి పార్లమెంటరీబోర్డు అధ్యక్షులు మద్దూరి అన్నపూర్ణయ్యగారు (ప్రకటిస్తున్నారు.

రేడియో

నవంబరు 9 శుక్రవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు (ఎ) వరకు 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమికపాఠశాలావిద్యార్థులకు బడిలో నాటకాలు కర్ణాటక సంగీతపాఠము 1 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు రోగములకు స్వస్థి పరిపరము (పసంగం హిందీపాఠము 4 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు ఎలా పనిచేసాయి కిసాన్ క్లబ్ (పసంగం పాటకళ గుంటనక్కు గుహ మంచి అలవాట్లు శుభ్రత (పసంగం

సా

కైకలూరు తాలూకా పేటర్ల మహాజన సభ

రాబోవు జనరల్ ఎలెక్షనులు

సందర్భమున కైకలూరు గ్రామములోని బంగళాదగ్గ ఈ నెల 14-వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కైకలూరు తాలూకా పేటర్ల మహాజనసభ జరుగును. సభలో పాలొని కళా కాంగ్రెసుకు జయప్రదము గావింపవలసినదిగా అందరిని కోరుచున్నాము

ఆహ్వాన సంఘము.

శ్రీ భాస్కరానందాశ్రమము,
నందిగామ - కృష్ణా జిల్లా.

ఈ ఆశ్రమ పరిపాలనా విధానమును గూర్చి మేము 19-10-39 తేదిన ఒక ట్రస్టు డీడ్ (Regd) వ్రాయించి యుంటిమి. సదరు డీడ్ షరతుల ప్రకారము 1941 లో అమలులోకి వచ్చి అమలు జరగక నిర్వీర్యమై నశించినందున ఆ డీడ్ రద్దు కాబడినట్లు 1-6-40 తేదిన ప్రకటన చేసి అంతకు ముందు వలెనే తిదాశ్రమ పరిపాలనా కార్యభారమును మేమే స్వయముగా నిర్వహించుచుంటిమి మేము వయోవృద్ధులమైనందున మైకార్యభారమును నిర్వహింపజాలక ఈ ఆశ్రమ పరిపాలనాది కార్యముల నిర్వహించుటకుగాను తెనాలి కాపు రస్తులు, మా శిష్యులు నగు ఆలూరి సుందరరావును సదరు ఆశ్రమ శాశ్వత ధర్మకర్త (Hereditary Trustee) గా నియమించి 11-10-51 తేది సెటిల్ మెంటు డీడ్ వ్రాయించి రిజిస్టరు చేయించి ఆశ్రమము బిల్డింగు ఆస్తులు వగైరా సదరు సుందరరావుగారికి స్వాధీనము చేసి యున్నాము. కనుక సమస్త దాయము లెల్లరు సదరు ఆశ్రమమునకు సంబంధించిన అన్ని పనులను సదరు ఆలూరి సుందరరావు గారి ద్వారా జరుపుకొనవలెనని కోరుచున్నాము. ఇట్లు,

స్వామి నరేంద్ర ఆనందసరస్వతి

టైగర్ డీసెల్ ఇంజనులు



మలేరియా

మానవజాతి ఎదకలో ఉన్న ఏ యితర జబ్బు కన్నా మలేరియా ఎక్కువమంది మనుష్యులను చంపుతున్నది

ఈ వంశక్షయం కనీసం 30 కోట్ల ప్రజలు మలేరియాతో బాధపడుతారు. వీరిలో కనీసం 30 లక్షల మంది మరణిస్తారు.

క్వినా!

గత 130 ఏండ్లుగా మలేరియా చికిత్సకు క్వినా ముఖ్యాధారంగా ఉంది. రోజుకు 1 నుంచి 1.3 గ్రాముల 15 (15 నుంచి 20 గైనులు) క్వినా 5 నుంచి 7 రోజులవరకు సేవిస్తే ఆది మలేరియా ఒక శాతానికి నయం చేస్తుంది.

తిరిగి, తిరిగి వచ్చే మలేరియాను పూర్తిగా నయం చేసేందుకు క్వినైక్స్ 14 రోజులు సేవిస్తే ఉత్తమంగా పనిచేస్తుంది ఈ ఔషధం ఇటీవల వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (1950) వారి నియమాలు పంపుచే సిఫారసు చెయ్యబడింది

E 1.

నిజమైన స్విస్ వాచీలు
ఒక్కొక్కటి 11 యేండ్లు గ్యారంటీ.

No. 81 Size 10½

4 జాయిల్స్ క్రోం రు 10 మపీరియర్ రు 21
.. పెంటర్ సెకండ్ రు 20 రోల్డుగోల్డు రు 22
15 జా॥ వాచర్ (ఫుల్ రు 60 రోల్డుగోల్డు రు 70



No 82 Size 6¾

5 జాయిల్స్ క్రోం రు 30 రోల్డుగోల్డు రు 33
15 జా॥ రోల్డుగోల్డు రు 45 మపీరియర్ రు 48

No 83 Size 6¾

5 జాయిల్స్ క్రోం రు 22 రోల్డుగోల్డు రు 25
15 ,, క్రోం రు 40 రోల్డుగోల్డు రు 48
జర్మన్ పాకెట్ వాచ్ రు 12 మపీరియర్ రు 16



51 మాడర్ గోల్డుకాప్ రు 6 మపీరియర్ రు
పోస్టేజి ప్యాకింగు రు 1/- అదనం

FREE INDIA WATCH Co.
POST BAG No 6724, CALCUTTA 7.

కళ్లంలోని ధాన్యం అపహరణ

వరంగల్ జిల్లాలో కమ్యూనిస్టుల చర్య

హైదరాబాదు, నవంబరు 5. నలుగురు సాయుధ కమ్యూనిస్టులు మొన్న 3-వ తేదీనాడు కరీంనగరు నిజామాబాదు జిల్లాల సరిహద్దులలోని చింతపల్లికి 5 మైళ్ల దూరాన ఒక కళ్లం లారీని నిప్పుపెట్టి ధ్వంసపరచి వేసారు లారీలో ఉన్న వారు దైవవశాత్తు దెబ్బలకు గురికాకుండా ఎలాగోతప్పించుకొన్నారు. వరంగలు జిల్లా దుంపేకగూడాలోని ఒక కళ్లంలో ఉంచిన ధాన్యాన్ని ఉన్నదున్నట్లుగా కొందరు కమ్యూనిస్టులు దోచుకుపోయారు. అదే జిల్లా డింపికి సమీపాన ఒక దుంపసుకు కాల్చి దంపివేయబడినాడు.

హైదరాబాద్‌లో కమ్యూనిస్టులకూ పోలీసులకూ సంఘర్షణ

వరంగల్లు జిల్లాలో ఈ నెల 1-వ తేదీనాడు పోలీసులకూ కమ్యూనిస్టులకూ జరిగిన సంఘర్షణలో తుపాకి కాల్పులకు ఇద్దరు దుండగులు మరణించారు. 8 యం. యల్, తుపాకులు పోలీసులకు దొరికాయి.

కరీంనగరు జిల్లాలో అక్టోబరు 30వ తేదీనాడు జరిగిన గాలింపు సందర్భంలో పోలీసులకూ, దుండగులకూ మధ్య తుపాకి కాల్పులు జరిగాయి. కొని, ఏవైపునా ప్రాణనష్టం లేదు. కొన్ని తుపాకులూ, కొంత కమ్యూనిస్టు సారస్వతమూ మాత్రం పోలీసులకు దొరికి పోయాయి.

హైదరాబాద్‌కు మరొక తెనుగు పత్రిక

హైదరాబాదు, నవంబరు 4: సురవరం ప్రతాప రెడ్డిగారి సంపాదకత్వం క్రింద 'ప్రజావాణి' అనే ఒక కొత్త పత్రిక యిక్కడ ప్రారంభించ బడింది ప్రస్తుతం ఇది వారానికి మూడు సార్లు వెలువడుతున్నా క్రమేణా దీనిని దిన పత్రికగా చేయాలని స్థాపకులు ఆశయం. దీని ప్రారంభోత్సవం మొన్న శుక్రవారం మాడపాటి హనుమంతరావు (హైదరాబాదు మేయరు) గారు జరిపారు

జగన్నాథంగారి నిరశన వ్రత విరమణ

హైదరాబాదు, నవంబరు 5: నల్లగొండ జిల్లా రామన్నపేటలో ఒకానొక రైతుపట్ల ఒక భూస్వామి ప్రవర్తనకు అసమ్మతి సూచకంగా వారం రోజుల నిరశన వ్రతానికి దిగిన చుండి జగన్నాథంగారు (పోలీసు వాయకుడు) భూస్వామి స్థానిక అధికారుల సమక్షంలో హామీ యిచ్చినందున తమ నిరశన వ్రతం చాలించారు. రామన్నపేటనుంచి శాసన సభకు ఆయన పోటీ చేస్తారు.

హసన్‌పర్తి స్థానానికి పోటాపోటీలు

వరంగల్, నవంబర్ 3: రానున్న ఎన్నికలలో స్త్రీలకు, ముస్లింలకు సరి అయిన ప్రాతినిధ్యం ఇవ్వాలనే భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూగారి సూచనల ప్రకారం, సంస్థాన కాంగ్రెస్ పక్షాన వరంగల్ జిల్లా, హసన్‌పర్తి నియోజకవర్గంలో మహ్మద్ షుకూర్ బేగ్ గారి పేరు సిఫారస్ చేయబడియుండెను. పరస్పర వ్యతిరేక కూటాలకు చెందిన కాంగ్రెసు కార్యకర్తలు తిమ తిమ అనుయాయులను ఈ స్థానంలో స్వతంత్రంగా నిలిపి పోటీ చేయించాలని తీవ్రకృషి చేస్తున్నారు. పోలీసుపార్టీ పక్షాన శ్రీ జి. గోపాలరావు, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ పక్షాన, పెండ్యాల రాఘవరావుగార్లు కూడా ఇదే స్థానంలో పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంలో, ముస్లిం సీటుగా ఈ నియోజకవర్గాన్ని భావించి, ఏ పక్షమైనా సరే ముస్లింనే తిమ అభ్యర్థిగా నిల్పటం సమంజసమని అభ్యర్థులు భావిస్తున్నారు. ఆయా పార్టీలవారిని వీరు కలిసి తిమ అభిప్రాయాలను విశదీకరించి, నచ్చజెప్ప ప్రయత్నించి రని కూడా తెలుస్తున్నది. టి. హయగ్రీవాచారి గారు ఈ సందర్భంలో పి. రాఘవరావు, పి. నరసింగరావు (వరంగల్ జిల్లా సోషలిస్టుపార్టీ) గార్లను కలుసుకొనిరని తెలుస్తున్నది స్వతంత్ర అభ్యర్థిగా నిలుస్తున్నటు చెప్పబడుతున్న రాఘవరెడ్డి గారిని కూడా వీరు కలిసెదరని, ముస్లిం అభ్యర్థే రావడం తమ అభిప్రాయమని ఆచారి గారు అంటున్నారు.

నిన్న రాత్రి పట్టణ సోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం జరిగి, వరంగల్ నుండి మూటూరి నరసింహారావుగారిని సోషలిస్టు అభ్యర్థిగా పోటీ చేయిందడానికి ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

గుంటూరులో ఒక స్త్రీ హత్య

గుంటూరు, నవంబరు 5: పేములచి భూమమ్మ అనే 14 ఏండ్ల బాలిక మృతిశరీరము వడ్లిగూడెం కాలువవద్ద పడి ఉన్నది ఈ విషయం విచారించగా, ఎవరో యిద్దరు వ్యక్తులు, ఆమెను పొలాలలోకి తీసుకొనివెళ్లి వంటిపైనున్న 500 గూ. ల బంగారు వలువలు కొని, చింకి కాలువలో పారవేసినట్లు తెలియవచ్చినది. పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ పట్నాయక్ గారు దర్యాప్తు చేస్తున్నారు. హంతకులు ఆచూకీ తెలియలేదు. (స్వ. వి)

"శాంతిభద్రతలతో దేశం పురోభివృద్ధి పొందాలంటే కాంగ్రెసునే గెలిపించండి"

చిత్తూరుజిల్లా ప్రజలకు కళా వెంకట్రావుగారి ఉద్బోధ

(మా ప్రత్యేక విలేఖరి)

చిత్తూరు, నవంబరు 5. మద్రాసురాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు చిత్తూరు నియోజకవర్గ పర్యటనలో పరదరామపల్లి గ్రామస్థులసభలో ఉపన్యసిస్తూ పార్టీ పూర్వచరిత్రను, సేవను పరిశీలించి కార్యక్రమసాధ్యాసాధ్యములను యోచించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన వారికి ఓటు ఇవ్వాలనీ కాంగ్రెసుకు విజయం చేకూర్చాలనీ విన్నవించారు.

శ్రీ జి. నారాయణ స్వామిగారి ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభిపైంది.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె వరదాచార్యులుగారు మాటాడుతూ యిలా చెప్పారు. ఇదివరకు జరిగిన ఎన్నికలు ఎన్నికలుగావు ఇప్పుడు కొత్త పంథాలో జరుగుతున్నాయి కాంగ్రెసు స్వరాజ్య ఉద్యమంలో రెండు మహాసంగ్రామములు జరిగినాయి. అప్పుడు ఓటింగ్ అధికారం కొద్దిమంది ధనవంతులకు మాత్రం వుండేది. రెండవ ప్రపంచ యుద్ధం అయిన తరువాత బ్రిటిష్‌వారు దేశంవదిలి వెళ్లారు. రాజ్యాధికారం ప్రజల పరమైనది. ఇతర దేశాలలో రాజు ఒక్కడైతే మన దేశంలో 35 కోట్లమంది రాజులు అయ్యారు. అధికారం ప్రజాయత్తం చేస్తూ వయోజనులందరకు ఓటింగు అధికారం ఇస్తూ రాజ్యాంగం వ్రాసుకున్నాము. తత్ఫలం ఎన్నికలు పెట్టి ప్రజా ప్రతినిధులను ఎన్నుకొని పరిపాలించుకోవాలనుకున్నాం. ఎల్లకాలం కాంగ్రెసువారే అధికారంలో వుండాలంటే రాజ్యాంగం ఇల్లా వ్రాసుకొనే వుండేవారుకారు. ప్రపంచంలో ఈపద్ధతి ఏదేశంలోనూ లేదు. జనవరిలో 20 కోట్లమంది ఓటు చెయబోతున్నారు. ఎన్నికలు ఎల్లా జరుపుతారాయని యావత్ప్రపంచం ఎదురు చూస్తూవుంది మీరంతా ఓటును సక్రమంగా వినియోగించి ప్రతిబంధకులను వెల్లడించాలి. ఓటు ఇంటిలో పుట్టిన ఆడపడుచుకంటే విలువైనది ఆడపిల్లను పూర్వాపరాలు విచారించకుండా ఎవరికన్నా ఇస్తామా? ఓటు ఎవరికైనా ఇవ్వండి? అయితే యోచించి మరీ ఇవ్వండి. కాంగ్రెసు వారికి ఎందుకు ఓటుఇవ్వాలో మంత్రిగారు చెపుతారు. కాంగ్రెసు స్వాతంత్ర్యం కొరకు అనేక కష్టాలు పడింది. వారికి మీఓటు ఇస్తారా? నాయకులులేని పార్టీకి ఇస్తారా? సిద్ధాంతాలు లేనివారికి ఇస్తారా? యోచించుకొని మరీ మీఓటును వినియోగించండని అన్నారు.

చెంగల్రాయ నాయుడుగారిని గెపిలిపించండి

ఈ నియోజక వర్గమునకు రెండు స్థానాలు వున్నాయి. అందులో ఒకటి రిజర్వుసీటు దీనికి కాంగ్రెసువారు శ్రీ చెంగల్రాయ నాయుడుగారిని హరిజన స్థానానికి నిదాస్‌గారిని అభ్యర్థిగా నిలిపినారు. కాంగ్రెసువారు మెరికల్లాంటివారిని అభ్యర్థులుగా నిర్ణయించారు నాయుడుగారు సమర్థతతో జిల్లాబోర్డును పరిపాలిస్తూ వున్నారు. నేను స్తుతిచేసే వాడినికాదు. అవకాశం ఇచ్చినగాని మనిషి ప్రతిభ తెలియదు. జిల్లాకు లోగడ అనేకమంది ఘనులు అధ్యక్షులుగా పనిచేసియున్నారు కాని నాయుడుగారు అనేక పనులు 2 సం॥ములలో చేశారు. ఇంతి పని ఇదివరలో 20 ఏళ్లలో జరిగి వుండలేదు. నాయుడుగారు భగవంతుడు ఇచ్చిన ధనమును ఖర్చు పెట్టుకుంటూ ఉత్సాహంతో ప్రజాసేవ చేస్తూవున్నాడు. పెద్ద ఇంటిలో పుట్టినవాడు. ఆడపిల్లని ఇచ్చేటప్పుడు ఎల్లా పరిశీలిస్తామో అల్లాగే పరిశీలించి ఓటును కాంగ్రెసు అభ్యర్థులకు ఇచ్చి మీవిధిని నిర్వర్తించుకోండని అన్నారు.

వెంకట్రావుగారి ప్రసంగం

ఆరోగ్యమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు మాట్లాడుతూ ఇట్లా అన్నారు. ఈ ప్రాంతం నాకు క్రొత్త అయినా చూడగా నేమధ్యటఅయింది కారణం ఇది నానా జన్మస్థలమైనజిల్లా ప్రాంతంవలె వుంది. ఇంకొకటి గ్రామస్థులు కలిసి పదుపుకుంటున్న ఆస్పత్రిచూచి చాల సంతోషపైంది ఓటుఇచ్చి ప్రతినిధులను ఎన్నుకొనుటయేగాక ఎల్లా నీర్వహించుకోవాలో కూడా నూచించాలి. మనదేశం బీద దేశంకనుక ప్రజల సహకారంలేనిదే సాధ్యంకాదు. ప్రభుత్వం ఒక్కటే ఏమీ చేయలేదు. ప్రభుత్వానికి ఆదాయం ప్రజలు ఇచ్చే పన్నే కొత్తపని చేయుటకు ప్రజలమీద పన్ను వేయాలి ఎవరైనా చేసేది అదే. ఏ కార్యమైనా సాధించాలన్నా ప్రజల సహకారం వుండాలి. దూడండి మీ ఆస్పత్రికి కుష్ఠువ్యాధి చికిత్సకు సహాయంకోరారు. మంజూరు చేయమని అధ్యక్షులకి చెప్పారు. అల్లా ప్రభుత్వం పేషెంట్లకు చన్నీళ్లతోడు అయినట్లుగా సహాయం చేయగలరు. దేశంలో జనాభా ఎక్కువైంది. భూమి విస్తీర్ణం పెరగలేదు పంట ఎక్కువకాలేదు. ఆస్పత్రి ప్రక్కన పురుష్లఆస్పత్రి కట్టించుమన్నారు. ఆస్పత్రి కట్టామనుకోండి శిసుమరణాలుతగ్గి జనాభా ఎక్కువ అవుతోంది. అవకూడదని కాదు నే చెప్పేది. వారికి భోజనంపెట్టే మార్గం చూడాలి మార్గంవుంది. లేకపోలేదు. పన్నుము కొరవవుంది. గాంధీగారు చెప్పినవి ఎన్నో చేశాంగాని పనికటం మాత్రం చేయలేదు. ఇది చేస్తాం అది చేస్తాం అని అసాధ్యమైన విషయాలు చెప్పవచ్చును దేశం ఇల్లా వుండవలసిందేనా అని అడుగవచ్చును. మన దేశంలో యు 1 కి 740 పౌనులు పలుకుతోంది ఇతరదేశాలలో దానికి రెట్టింపు పండుతోంది. కాబట్టి పంట ఎక్కువ అయ్యేమార్గం ఆలోచించాలి. మంచి విత్తనాలు, ఎఱువులు వేస్తేగాని పంట ఎక్కువపండదు. ఎఱువుల వుత్పత్తికి ప్రభుత్వం 23 కోట్లు పెట్టి సింద్రీలో ఎఱువుల ఫ్యాక్టరీని కట్టుతున్నారు. దానివల్ల సం॥లో రోజుకు వెయ్యి టన్నుల ఎఱువు తయారు అవుతోంది.

ఉత్పత్తి పెరిగేవరకూ కంట్రోళ్లు తప్పదు

ఇక కంట్రోళ్లు ప్రభుత్వం వెయ్యి కోట్లు రు.లు పెట్టి ఆహారం దిగుమతి చేసింది. ఆరుసంవత్సరాల్లో భూమి లేనివారు ఎక్కువ వుంటారు. వారి సంగతి కూడా ఆలోచించాలి. కంట్రోలు లేకపోతే డబ్బు వున్నవాళ్లు వున్న కొద్దీ పరుకూ కొనేస్తారు. ఉత్పత్తి అధికం అయ్యేవరకు కంట్రోళ్లను తొలగించుటకు వీలుపడదు. ఎవరువచ్చి ఏమిచెప్పినా చేసేది ఏమీ లేగు. నేను గారడీ చేస్తానని చెప్పితే ఎవరు నమ్ముతారు ఎట్లా నమ్ముతున్నారు పండిట్ నెహ్రూకు మించిన నాయకుడెవ్వరువున్నాడు. కాంగ్రెసులో లోపాలు లేకపోలేదు అయితే కాంగ్రెసుకు మంచి నాయకత్వం వుంది వ్యవస్థవుంది. మనదేశం బీదది. ఒకరివృత్తికి ఒకరు ఉరిపోసుకుంటూ గ్రామాలు అభివృద్ధి కావాలంటే ఎట్లా జరుగుతుంది. ప్రజలు భావాలను మార్చుకొని గ్రామాలలో తయారైన వస్తువులను వాడుకొని గ్రామ వృత్తులను పోషించాలి. ఇల్లా ఎవరివృత్తివారు చేసుకొనకపోవుటవల్ల వృత్తులుపోయి అంతా భూమిమీద పడుతున్నారు దేశం అభ్యుదయం కావాలంటే కాంగ్రెసుకే ఓటు ఇచ్చి జయంకలుగచేయాలని కోరారు. ఈసారి ఎన్నికలు గుర్తులతో జరుగుతుంది. కాంగ్రెసు గుర్తు "కాడికట్టిన ఎద్దుల"కే మీఓటు ఇవ్వాలని విన్నవించారు.

మంత్రిగారు సభ ప్రారంభం కాకముందు గ్రామంలోని ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రి డాక్టరు, జిల్లా వైద్యశాఖాధికారి ఆస్పత్రి అవసరములుగూర్చి మంత్రిగారికి తెలియజేశారు. మంత్రిగారు వీలైన సహాయం చేయగలమని చెప్పారు.

జిల్లా కేంద్ర ఆస్పత్రి తనిఖీ

ఆరోగ్యమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఇవ్వాల ఉదయం జిల్లా కలెక్టరు శ్రీ సి. రామచంద్రన్ గారితో కలిసి జిల్లా కేంద్ర ఆస్పత్రిని చూచారు. సూపరింటెండెంటు శ్రీ యస్ కృష్ణారావుగారు మంత్రిగారికి స్వాగతమిచ్చారు మంత్రిగారు ఆస్పత్రిలోని వార్డు వార్డుకు వెళ్లి చూచి రోగులను పరామర్శించి యోగక్షేమాలు విచారించారు.

36 మంది వుండవలసినదానికి ఆస్పత్రిలో నవంబరు 3 నేటిన 170 వుండి చికిత్స చేయించుకొనేవారున్నారని ఇటీవల తుయోగ చికిత్సకు భవనం నిర్మించబడిందనీ డాక్టర్లులేక ఇంకా చికిత్స ప్రారంభం కాలేదని జిల్లా వైద్యశాఖాధికారి తెలియజేశారు. పురుళ్లు విభాగమును అభివృద్ధి చేయవలసిన అవశ్యకతగూర్చి కూడా మంత్రిగారికి తెలియజేశారు.

శ్రీ సరప్ప నాయుడుగారు పురుళ్లు విభాగమును కట్టించి నిర్వహణనిమిత్తం ప్రభుత్వానికి అప్పగించేదమని వాగ్దానము చేశారని తెలియగా మంత్రిగారు వారిని పిలిపించి ఆ వాగ్దానమును స్వీకరించారు.

పొట్టూరు

పొట్టూరులో నిన్న సాయంత్రం బహిరంగసభలో మాట్లాడుతూ దేశంలో శాంతిభద్రతలు కావాలనుకుంటే కాంగ్రెసుకే ఓట్లుఇచ్చి గెలిపించాలని శ్రీ వెంకటరావుగారు అన్నారు.

సభకు స్థానికప్రముఖులు శ్రీ వాలకల రామచంద్రా రెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకటరావుగారు ఉపన్యాసంలో ఇంకా ఇల్లా చెప్పారు: మనం స్వతంత్రమై 4 సం॥ల్లు మాత్రం అయింది. దేశచరిత్రలో 4 ఏళ్లు ఏమంతపెద్ద విశేషం గాదు. దేశం ఏమీ మారలేదను కోటం సంగతులు తెలియక అనుకొనేది ప్రతి ఊరు జనాభా పెరుగుతోంది. పంట మాత్రం పెరుగుటలేదు. పుట్టినవారిలో చాలమంది చచ్చే రోజుల్లోనే ఇల్లా వుంది. వైద్య సౌకర్యాలు వగైరా పెరిగినందున మరణాలు తగ్గి జనాభా ఎక్కువ అవుతూవుంది. వీరందరికి తిండి పెట్టుటకు ఉత్పత్తిని పెంచవలసిన అవసరం గలదు. ఉత్పత్తిని పెంచుటకు దేశసౌభాగ్యమును వృద్ధిచేయుటకు ప్రభుత్వంవారు ఒక పంచవర్ష ప్రణాళిక దేశాగు. దానిని కాంగ్రెసు ఎన్నిక ప్రణాళికలో అంతర్భాగంగా గ్రహించారు. దేశంలో అభ్యుదయం ఏర్పాడాలంటే ముందు కల్లోలాలు లేకుండా శాంతి అవసరం. సర్దార్ పటేల్, నెహ్రూ నాయకత్వమున శాంతి ఏర్పడింది.

ఈ సమయంలో సభనుండి ఎవరో "కాంగ్రెసు తీసుకొని వస్తుంది" అని అరిచారు.

మంత్రిగారు కాంగ్రెసు తప్పకుండా సాధిస్తుందన్నారు.

మనుష్యులను బట్టి ఎవరికి ఓటు ఇవ్వనక్కరలేదు. పార్టీ కార్యక్రమానికి ఇవ్వండి. కార్యక్రమాన్ని ఎవరు సాధించగలరో ఆలోచించుకొని ఓటు ఇవ్వండి. ప్రజాహితమైన కార్యక్రమము చేస్తున్నంతకాలం కాంగ్రెసువుంటుంది లేనినాడుపోతుంది. ఈరోజున ఏకార్యక్రమము వుండాలి? ఎవరు సాధించగలుగుతారు అనేది ఆలోచించాలన్నారు.

చెంగల్రాయ నాయుడుగారి ప్రసంగం

శ్రీచెంగల్రాయ నాయుడుగారు మాట్లాడుతూ కంట్రోళ్లు వుండాలని ఎవరికిముచ్చటగా దన్నా, అందరు న్యాయంగా నడుచుకుంటే కంట్రోళ్ళ అవసరమే లేదు 2 సం॥ వర్షాలు వచ్చాయంటే కంట్రోళ్లు అవసరమే ఉండదు ఓటు కోసం వచ్చేటప్పుడు అనేక మంది అనేక మాటలు చెపుతారు. కాంగ్రెసుకు చరిత్రవుంది 60 సం॥ కృషి చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించింది. రైతులకు అనేక మేళ్లు చేసింది. మీరంతా కాంగ్రెసునే బలపర్చాలి.

శ్రీ సుబ్బరామనాయుడుగారు అహోరాత్రాలు ప్రజాసంరక్షణ సేవ చేస్తూ వున్న కాంగ్రెసును బలపర్చాలన్నారు కొత్తగ వచ్చే వారు అనేక మాటలు చెప్పవచ్చు. దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉంది. కాంగ్రెసుకు ఓటు ఇవ్వకపోతే పెద్ద నష్టం వస్తుంది అని అన్నారు.

శ్రీ పొలికల రామచంద్రారెడ్డిగారు కాంగ్రెసుకే ఓటు ఇవ్వాలని చెప్పారు. నేను మీతోబాటు రైతును అందువలన కష్టసుఖాలు నాకు తెలుసును. ఆహార కొరత బట్టకొరత వుంది

కంట్రోళ్లు గూర్చి మంత్రిగారు చెప్పింది మీకు నచ్చివుంటుంది. వారు చెప్పింది వాస్తవమే. ప్రపంచంలో వర్గద్వేషం ఏర్పడుతోంది. ఇది పెద్ద సమస్య. ప్రభుత్వం ఈ సమస్యా పరిష్కారానికి యోచన చేయాలి ధరలు పెంచిన కూలీలను పెంచాలి జీతాలు పెంచాలి జీతాలు పెంచుటకు మరల మనమీద పన్ను వేయాల్సివుంటుంది. ఈవిధంగా వర్గద్వేషాలు వస్తున్నాయి. లేకుండా ప్రభుత్వం గమనించి ఒక ప్రణాళిక తయారుచేయుట అవసరం లేకపోతే ఏప్రభుత్వంవచ్చినా అశాంతి తప్పదు జనము అందరి జీవన ప్రమాణం ఒక స్థాయిలో వుండాలి. అప్పుడుగాని శాంతి వుండదు ఈసారి కాంగ్రెసుకు ఓట్లు ఇచ్చి గెలిపిస్తే ఈ పనిని సాధించగలరని నా విశ్వాసం. కాంగ్రెసువారికి పరిపాలనానుభవం వుంది. కనుక వారిని గెలిపించుట మంచిది. కాంగ్రెసుకే మీరందరు ఓటు చేయాలన్నారు ఈనియోజక వర్గంనుండి శ్రీ చెంగల్రాయనాయుడుగారు, శ్రీ సి దాసుగారు కాంగ్రెసు అభ్యర్థులు. వారికే ఓట్లు ఇవ్వాలని కోరుతున్నామన్నారు

బహిరంగసభ అయినతరువాత మంత్రిగారికి పొట్టూరుకు సమీపంలో నున్న స్వగ్రామం పొలములో రామచంద్రారెడ్డిగారు అల్పాహార విందు చేశారు

మంత్రిగారు, జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారితో కలిసి పీలేరుకు బయలుదేరి వెళ్లారు

కరాచీ, నవంబరు 5: పాకిస్తానులో పశ్చిమ పంజాబు గవర్నరైన సర్దారు అబ్దుల్ రాబ్ నిష్తారు పాకిస్తాను మంత్రిగా నియమింపబడినందున, సరిహద్దుప్రాంత గవర్నరైన చుండ్రిగర్ గారు పంజాబు గవర్నరుగా నియమింపబడి, వీరు త్వరలో నే యీ పదవిని స్వీకరిస్తారు. అని నేడు పాకిస్తాను ప్రభుత్వం ప్రకటించింది.

ప్రాజక్టులకు ప్రపంచ బ్యాంకు పెట్టుబడి

పరిశీలనకు బ్యాంకు నిపుణుల రాక

న్యూఢిల్లీ, నవంబర్ 5. భారతదేశపు ప్రాజక్టులకు ప్రపంచబ్యాంకు పెట్టుబడిపెట్టే విషయమై పరిశీలించే నిమిత్తం ప్రపంచబ్యాంకు నిపుణులు నలుగురు నవంబర్ 7 వ తేదీన ఇండియాకు రాలోతున్నారు. వీరు మొదలు ప్లానింగ్ కమిషన్‌తోనూ, భారతీ ప్రభుత్వపు ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమల, నిర్మాణ శాఖల ఉద్యోగులతోనూ సంప్రదింపులు జరుపుతారు

ప్రపంచబ్యాంకు ద్రవ్యసహాయం చేసే ఆలోచనలో వున్న పరిశ్రమలలో ఇనుము, ఉక్కుపరిశ్రమ, భారీ విద్యుచ్ఛక్తి యంత్రపరిశ్రమ, వైర్లెస్ - రాడార్ నిర్మాణ పరిశ్రమ, కోసీవిడి ప్రాజెక్టు అనేవి ముఖ్యమైనవి. ఇండియా అవసరాలకు కావలసిన కొన్ని నాకలను కొనుక్కునే నిమిత్తం అప్పునూ, సొంతి యజమానుల ఆధ్వర్యాన పరిశ్రమల విస్తరణ జరిపించే నిమిత్తం భారతీ ప్రభుత్వం స్థాపించిన నిధియిచ్చిన పరిశ్రమల పెట్టుబడి సంస్థ (ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్)కు అప్పునూకూడా ఇచ్చే విషయమై పరిశీలించబడుతుంది

ప్రభుత్వం ఉద్దేశించిన ప్రాజెక్టులు ఎంతవరకు ఆచరణసాధ్యం అన్న విషయాన్ని ఈనిపుణులసంఘం ప్రాజక్టుల ప్రాంతాలకువెళ్ళి చూసి పరిశీలిస్తుంది ఈ సంఘం కేవలం పరిశీలన సంఘమే కాని నిర్ణయసంఘం కాదు.

భారతీప్రభుత్వ ఆర్థికశాఖ సహాయ కార్యదర్శి జి. ఆర్. కౌమార్ ఇటీవల వాషింగ్టన్ వెళ్లినప్పుడు ప్రపంచ బ్యాంకుతో జరిపిన సంప్రదింపుల ఫలితంగా యీ సంఘం ఇక్కడకు వస్తున్నది.

ఈ సంఘానికి డబ్లియు కోస్టర్ నాయకుడు. ప్రపంచ బ్యాంకు అప్పులిచ్చేశాఖ సహాయాధికారి డబ్లియు. ఎస్. ఫ్రేజర్, వ్యవసాయార్థిక నిపుణుడు ఎం. ఎఫ్ పార్కిన్స్ మొదలైన వారు ఇందులో సభ్యులు.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు వి.టి. కృష్ణమాచారిగారు ఈ నెల 6, 7, 8 తేదీలలో బీహార్ ప్రభుత్వ ప్రతినిధులను కలుసుకుని, పంచవర్ష ప్రణాళికలో జేర్చిన కోసీప్రాజక్టును గురించి సంప్రదిస్తారు. స్వ. వి.

టారిఫ్ బోర్డు కాల పరిమితి పొడిగింపు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

ఢిల్లీ, నవంబరు 4: టారిఫ్ బోర్డు కాలపరిమితిని భారతీ ప్రభుత్వం మరి రెండు నెలలపాటు పొడిగించదలచింది 1952 జనవరివరకూ ప్రస్తుత సభ్యులే పనిచేస్తుంటారన్నమాట. 'టారిఫ్ కమిషన్' స్థాపనకువీలుగా ప్రభుత్వం ఈ వ్యవధి తీసుకుంటున్నది. టారిఫ్ కమిషన్‌కు జి. ఎల్ మెహతాగారు అధ్యక్షులుగా వుంటారు.

బ్రిటన్నుకాదనిరష్యాకు ఈజిప్టు దూదిసప్లయి

కైరో, నవంబరు 6: రష్యాకు ఈజిప్టు దూదిని సప్లయిచేసేట్లూ, దానికి బదులుగా గోధుమలు, కలప, యంత్రాలు, రసాయనాలను రష్యా సప్లయి చేసేట్లూ ఇటీవల కుదిరిన ఒప్పందాన్ని ఈజిప్టుప్రభుత్వ విదేశవ్యాపార కమిటీ నవంబరు 11 వ తేదీన పరిశీలించబోతున్నట్లు తెలుస్తున్నదని యు. పి ఐ. ఫ్రాన్స్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నాడు

ఈజిప్టు ఆర్థికమంత్రి హమీద్ జకీ పాషా నిన్న ఒక ప్రకటనచేస్తూ ఈజిప్టు బ్రిటనుల మధ్య వ్యవహారాలు క్రమతప్పితే, ఈజిప్టు బ్రిటనుకు దూది సప్లయి లేకుండా చేయగలదని హెచ్చరించిన్నారు. ఈయన ఇటీవలనే యూరప్ దేశాల్లో పర్యటించివచ్చారు. ఈ పర్యటన ఈజిప్టు దూదికి కొత్త ఖాతాదార్లను సంపాదించటానికి జరిగినట్లు తెలుస్తున్నది.